Vol. IV
No. 5.

25th March, 1974.
(Monday)
4th Chaitra, 1896 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS PAGES

'oint of Order:

re : Member from the Panel of Chairmen presiding without written order from the Speaker .. 401

ral Answers to Questions. .. 403

hort Notice Questions and Answers. .. 424

'ritten Answers to Questions. .. 436

tatement by the Minister for Health and Medical:

re: Strike by Junior Doctors. .. 512

esentation of a Petition:

re : Liberalized Pension Scheme and Dearness Allowance Etc., to retired teachers of Non-Government Secondary and Primary Schools. .. 515

lling Attention to Matters of Uurgent Public Importance:

re: Scarcity of Diesel Oil and Sale at high prices. ... 515

re: Closure of some units in Cement Factories due to lack of coal (Postponed) ... 515

re: Supply of Electricity to Sircilla Electricity Co-operative Society in Karimnagar district (Postponed). .. 517

[Contd. on 3 Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1975

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBL

PRINCIPAL OFFICERS

Speaker: Sri P. Ranga Reddy

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yellareddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

Secretary: Sri A. Shanker Reddy, B. A., LL.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastı
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Purnananda Sastry
6. Sri K. Satyanarayana Ra
7. Sri R. N. Sarma

Papers laid on the Table :

(i) Annual Accounts and Audit Report of A. P. Agricultural University for 1970–71. .. 517

(ii) Eleventh Annual Report on the working and affairs of the A.P. Industrial Development Corporation Limited, Hyderabad for the year ended 31-3-1972. .. 517

(iii) Twelfth Annual Report on the working and affairs of the A.P. Industrial Development Corporation Limited Hyderabad for the year ended 31-3-1973. .. 517

(iv) Twelfth Annual Report of the A.P. Small scale Industrial Development Corporation Ltd., for 1972-73. .. 517

(v) Annual Report of M/s. The Republic Forge Company Ltd., for 1972–73. .. 518

(vi) Annual Administration Report of the A. P. Khadi and Village Industries Board for 1972–73. .. 518

(vii) State Administration Report for 1970-71 on the working of Public Libraries. .. 518

Presentation of the Demands for Excess Grants for 1967-68. .. 518

Government Bill:

The A. P. Agricultural University (Amendment) Bill, 1974 (Introduced). .. 521

Budget for 1974-75 (Vote on Account) General Discussion and Voting (Concluded) .. 521

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Eighteenth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 25th March, 1974

The House met at Three of the Clock

(Sri Kaza Ramanatham in the Chair)

POINT OF ORDER

re: Member from the Panel of Chairmen Presiding without written order from the Speaker or Deputy Speaker

Sri C. V. K. Rao (Kakinada) :—I raise a Point of Order, Sir. Under Rule 9 of the Rules of Procedure and Conduct of Business of the Andhra Pradesh Legislative Assembly it is stated as follows :

"9 Panel of Chairmen :—(1) At the commencement of every session, the Speaker, shall nominate from amongst the members of the Assembly, a panel of not more than four Chairmen, any of whom may preside over the Assembly in the absence of the Speaker and the Deputy Speaker when so requested by the Speaker or, in his absence, by the Deputy Speaker." స్పీకరుగారి రిక్వస్టు మీద పేనల్‌లోని మెంబర్ ప్రిసైడ్ చేయాలి. స్పీకరుగారు లేనప్పుడు డెప్యూటీ స్పీకరుగారి రిక్వస్టు ప్రిసైడ్ చేయాలి. ఇప్పుడు స్పీకరుగారు రిక్వస్టు చేశారా లేదా ? రిక్వస్టు చేస్తే ఏ విధంగా చేశారు ? ఆయన హౌన్‌కు హాజరు కాలేదు కదా. కానప్పుడు ఎలా రిక్వెస్టు చేశారు ? రికార్డెడ్‌గా రిక్వెస్టు చేయవచ్చునా ? How is it that could be said that you have complied with these Rules.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—గత సమావేశంలో స్పీకరుగారు పేనల్ వేశారు. ఆ సమావేశం ప్రొరోగ్ కాలేదు. ఎజ్జర్న్డు సైనడై అన్నారు. అందుచేత అది ఈ సమావేశానికి వర్తిస్తుందని నా అభిప్రాయం.

శ్రీ సి. వి. కె. రావు :—పానల్ వుంది. అది చెల్లదు అని నేను అనలేదు. స్పీకరుగారు లేనప్పుడు ఆయన ఫలానా వారిని ప్రిసైడ్ చేయాలని రిక్వెస్టు చేయాలి. స్పీకరుగారు లేనప్పుడు డెప్యూటీ స్పీకరుగారు ఫలానా వారు ప్రిసైడ్ చేయాలని రిక్వెస్టు చేయాలి. అలా చేయని పరిస్థితి ఘనం సృష్టించుకుంటే, ఇటువంటి నియమాన్ని కాలదన్నితే రేపు ఏమవుతుందోనని భయం వుంది కనుక తమరు ఆ రూల్‌ను పరిశీలించి రూలింగ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

Point of Order:
re : Member from the Panel of Chairmen presiding without written order from the Speaker or Deputy Speaker.

Mr. Chairman :—According to Rule 9 it is stated that "At the commencement of every session, the Speaker, shall nominate from amongst the member of the Assembly, a panel of not more than four Chairmen, any of whom may preside over the Assembly in the absence of the Speaker and the Deputy Speaker....." You have agreed that the panel of the Chairmen is already there and it is valid. When there was no Deputy Speaker (in the absence of the Deputy Speaker) the Speaker has got to request one of the Chairmen to preside. It is nowhere said that the request must be in the House itself. The Speaker has requested me to preside over today's meeting, because, he is not able to come to the Session today. Even that requirement is complied with. It is only at the request of the Speaker I am presiding today. It need not necessarily be in writing. It can be oral. He has requested me to preside and he has asked me even before he left.

Sri C. V. K. Rao :—It leads to some complications, Sir.

Mr. Chairman :—We will see when such complications arise. As it is, it does not arise.

Sri C. V. K. Rao :—I am just seeking some clarification. This is a House which has to be conducted by the Speaker, or the Dy. Speaker or the Chairman and at the same time it is also the responsibility and bounden duty of the Legislators themselves who are part and parcel of this House, to see that certain fundamentals, certain Rules are being followed. Supposing a circumstance might arise wherein the Speaker or the Dy. Speaker is gheraoed and prevented to attend the Session. Then the Chairman might say the Speaker has requested me to preside. Therefore I am presiding'. So, under these circumstances the request must be such as can have a validity, and an oral thing has no validity, because, as you know, we are not functioning on oral things. A request must have a validity. It may be either by a telegram or by a letter or by direct pronouncement. That is what I believe in it, Sir.

Mr. Chairman :—You can raise it only when the Speaker says that he has not requested anybody. As I have said, it can either be oral or written, and I, as a responsible member said, that a request has been made by the Speaker asking me to preside over today's meeting. If you accept this, it is well and good, if not and if you have any doubt you can ascertain from the Speaker after he comes and raise a Point of Order or bring some other substantive motion.

Sri C. V. K. Rao:—I am not pressing, but I would request you that any request must be in writing.

Mr. Chairman:—I don't think it is necessary.

Sri C. V. K. Rao:—It should be announced in the House. Of course, I leave it to you.

Mr. Chairman; Let us assume that all the members are responsible.

ORAL ANSWERS TO QUESTIONS

AGITATION FOR BIFURCATION OF THE STATE

510—

*3147 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) the number of persons arrested, charge-sheeted, convicted, acquitted during the recent agitation in the Andhra region for bifurcation of the State ;

(b) the number of cases still pending and whether the Government will take steps to withdraw those cases as a gesture of goodwill of the present Government ;

(c) the estimated loss of public and private property during the above agitation ; and

(d) the number of persons died in the agitation ?

The Chief Minister (Sri J. Vengal Rao):— (a) 10,804 persons were arrested, 7,046 were charge-sheeted, 3 032 were convicted and 1,147 were acquitted ;

(b) As on 24-12-73, 194 cases were pending. Orders were issued in G. O. Rt. No. 3096, Home, dated 29-12-73 directing the District Collectors etc. to arrange for the withdrawl of all cases except those involving murder, connected with the Telangana agitation 1969 and Mulki Rules agitation 1972-73 ;

(c) Estimate of loss of public property .. Rs. 1.52 crores
Private property .. Rs. 17.75 lakhs

(d) 69 (Sixty nine) ; In addition one person was killed when he was run over by a Military truck.

Smt. J. Eswaribai:— Among those killed, how many of them are Government employees, non-Government employees, Businessmen and how many of them are students?

(శ్రీ) జె. వెంగళరావు :—ఆ డిటైల్స్ నా వద్ద లేదు. కావాలంటే తరువాత టేబుల్ మీద పెట్టిస్తాను.

(శ్రీమతి) జె. ఈశ్వరీబాయ్ :—ఈ చనిపోయిన వారు మిలటరి వారిచే చంప బడ్డారా, పోలీసులచే చంపబడ్డారా? ఎవరు ఆర్డర్ ఇచ్చారు?

(శ్రీ) జె. వెంగళరావు :—పోలీస్ ఫయిరింగ్‌లో 69 మంది చనిపోయారు. ఒక చోట జ్యుడిషియల్ ఎంక్వయిరి వేయడం, మిగిలిన చోట్ల మెజిస్ట్రేట్ ఎంక్వయిరి వేయడం జరిగింది.

(శ్రీ) సి. వి. కె. రావు :— ఇప్పుడు కొంతమందిని విడుదల చేయలేదు, మర్డర్స్ మిగతా చార్జెస్‌లో యిన్‌వాల్వ్ అయి వున్నారన్నారు, ఎంతమంది వారు? ఎవరెవరు వారు? ఏ ఏ చార్జెస్‌లో యిన్‌వాల్వ్ అయి వున్నారు? అవి ప్రభుత్వము బుద్రలో వర్ణించిన చార్జెసా లేకపోతే వాటికి ఏమైనా విచారణ జరుపు కొంటారా? ఏ దశలో వుంది?

(శ్రీ) జె. వెంగళరావు:—కొంత మంది అనలేదు. ఆడేట్‌కు 194 పెండింగ్ వున్నవి. మర్డర్ కేసెస్‌తప్ప మిగతావి అన్ని విత్‌డ్రాచేయమని చెప్పడం జరిగింది.

(శ్రీ) సి. వి. కె. రావు :— 194 కేసెస్ పెండింగ్‌లో వున్నాయన్నారు పెండింగులో ఎందుకు వుండాలి? చాలా రోజులు అయిందిగదా.

(శ్రీ) జె. వెంగళరావు :—ఇప్పుడు లేవు. అన్ని విత్‌డ్రా అయినవి. ఆ డేట్ విషయము చెప్పాను

(శ్రీ) ఎన్. వెంకటరత్నం :— (గుంటూరు-2) గుంటూరులో అలంకార్ థియేటర్ వద్ద జరిగిన కాల్పుల గురించి గుంటూరు ఎస్. పి. గారిని అడిగితే నా ఆర్డర్స్ లేకుండానే మిలటరీవారు జరిపారని వ్యక్తిగతంగా చెప్పడం జరిగింది. ఒక గుంటూరులోనే ఆ విధంగా జరిగిందా? రాష్ట్రము మొత్తము మీద అటువంటివి ఎన్ని జరిగినవి? ఒకవేళ అట్లా జరిగితే మిలటరీవారికి వ్రాయడం ఏమైనా చర్యలు తీసుకోవడం జరిగిందా?

(శ్రీ) జె వెంగళరావు :—ప్రతి ఫైరింగ్‌కు సంబంధించి మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరిగింది. అన్ని మెజిస్టీరియల్ ఎంక్వయిరీస్‌లో జస్టీఫైడ్ అని ఫైండింగ్స్ వచ్చాయి.

(శ్రీ) డి. వెంకటేశం :—(కుప్పం) అన్ని కేసెస్ విత్‌డ్రా చేశామన్నారు, జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేశామన్నారు. ఆ సందర్భములో ఎవరినైనా ఆఫీసరును సస్పెండు చేయడం జరిగిందా? ఆ ఆఫీసర్సు మీద ఏమైనా కేసులు పెట్టారా?

(శ్రీ) జె వెంగళరావు :—జ్యుడీషియల్ ఎంక్వయిరీలో మనస్టేటు గవర్నమెంటు ఆఫీసరు డిప్యూటీ కలక్టరును సస్పెండు చేశాము. కడపలో మిగతా వాటిలో సి. ఆర్. పి. ఫాను యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. జ్యుడీషియల్ ఎంక్వయిరీతో పాయింటౌట్ చేసినట్లుగా అందరికి నోటీసులు యివ్వడం జరుగుతోంది. ప్రొసీడింగ్సు పెండింగ్‌లో వున్నవి.

Sri A.Seeramulu (Eluru) :—The Chief Minister has given the details of loss of property. May I know, Sir, whether any compensation has been paid to individuals for loss of private property?

(శ్రీ) వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—కొంతమంది ప్రైవేటు ప్రాపర్టీస్ పోయినాయని చెప్పారు. కొంతమంది యింటిగ్రేషన్ బలపరిచినందుకు వారి కొట్లకు తగలబెట్టడం జరిగింది. వారి ఆస్తులు పోయాయి. వారు మీకు ఆస్లి కేషన్ పెట్టుకున్నారు; నష్టపరిహారము యివ్వమని. నేనుకూడా డి. ఓ. లెటరు ఇచ్చాను. ఎం.ఎల్.ఏస్.ఎం.పి ల యిండ్లు ఆ స్తి నష్టము అయిందని మేము కోరతము లేదు నష్టపరిహారము. అమాయకులైన ప్రజలు విక్టిమ్స్ అయిపోయారు. వీరుగాక పొవ్స్ వర్ కంప్లీట్లీ లూజెడ్. అటువంటివారికి కాంపెన్సేషన్ యివ్వడానికి వీలు లేదు.

(శ్రీ) జె. వెంగళరావు : అలాంటి ఆలోచన యిప్పుడులేదు. అట్లా యిచ్చినా లంటే అంతులేకుండా వుంటుంది.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—డీప్ కట్ ఫారకు కోట్లకు కోట్లు కొట్టుకు పోతూంటే అక్రమంగా అన్యాయానికి గురి అయినవారికి, వారికి వున్న ఆధారమే పోయినప్పుడు, మ్యూనిసిపాలిటీ యాక్ట్‌తో వారి గురించి ఎందుకు కన్సిడర్ చేయకూడదు?

(శ్రీ) జె. వెంగళరావు :—ఇంతవరకు ఆలోచనలేదు.

(శ్రీ) బి. బసప్ప (ఉరవకొండ) :—ఆంధ్ర ఎజిటేషన్ సందర్భములో ఫైరింగ్సు లాటీచార్జెస్ జరిగాయి. కొన్నిచోట్ల మెజిస్టీరియల్ ఎంక్వయిరీలకు, కొన్నిచోట్ల జ్యుడిషియల్ ఎంక్వయిరీలకు ఉత్తర్వులు యిచ్చారు. ఆ సందర్భములో ఉరవకొండలో లాఠీచార్జి చేసి ఎం.ఎల్.ఏ. లను ఎం పి.లను కొట్టారు, అక్కడ మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వేశారు. ఉరవకొండకు సంబంధించినతనిని మెజిస్ట్రేటును ఎంక్వయిరికి వేస్తే న్యాయం చేయకుండా యింతవరకు చెప్పలేదు. అందుకని దాని గురించి జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయడానికి ప్రయత్నము చేస్తారా?

(శ్రీ) జె. వెంగళరావు :—జ్యుడిషియల్ ఎంక్వయిరీ యిప్పుడు ఏమి అవసరం లేదు. మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అయిపోయింది.

(శ్రీ) డి. వెంకటేశం :—జ్యుడిషియల్ ఎంక్వయిరీ రిపోర్టు, కడపకు సంబంధించినది, కేబులుపైన పెట్టారు. పేజి. 87 లో ఒక పేరా వుంది. దానితో కొంత మంది గౌరవ సభ్యులకు సంబంధించిన ఆఫీసరును సస్పెన్సన్‌లో పెట్టినట్లు ఆరోపణ చేయబడింది. ఒక ఆఫీసరునే సస్పెన్సన్‌లో పెట్టి సి ఆర్.పి. మీద యాక్షన్ లేకుండా వుంచే ఎట్లా? పునఃపరిశీలించి ఎంక్వయిరీ కంప్లీటు అయింది గాబట్టి ఆ ఆఫీసరును రీయిన్‌స్టేట్ చేసే ఆవకాశం కల్పిస్తారా?

(శ్రీ) జె. వెంగళరావు :—సి ఆర్.పి. కి సంబంధించినంతవరకు సెంట్రల్ గవర్నమెంటుకు ప్రాశాము. వారు యాక్షన్ తీసుకుంటున్నారు. స్టేటు గవర్నమెంటుకు సంబంధించినంతవరకు అతనిని సస్పెండ్ చేయడం జరిగింది. అతని నుండి ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేసిన తరువాత నిజంగా అతనికి ఎంతవరకు రెస్పాన్సిబులిటి వున్నదనేది తేలిన తరువాత అతనిని రీయిన్‌స్టేటు చేయడమా డిస్‌మిస్ చేయడమా అనేది తరువాత ఆలోచించడం జరుగుతోంది.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సి. ఆర్. పి. పోలీసు వారిని ఎవరు పిలిపించారు. మిలటరీని ఎవరు పిలిపించారు? మిలటరీని ఎప్పుడు పిలిపిస్తారు? నేషనల్ లెవెల్‌లో పోరాటం జరిగితే వారిని పిలిపిస్తారు. పిల్లలు ఎజిటేషన్ చేస్తే పి. ఆర్. పి. పోలీసులచేత చంపించాలా? చనిపోయిన వారికి 4 వేలు యిస్తామని చెప్పడం జరిగింది. ఒక ఫ్యామిలీలో సంపాదించే భర్త గాని కొడుకు గాని చనిపోతే ఫ్యామిలీకి ఆధారం ఏమిటి? వారు ఎట్లా బ్రతకాలి? వారు సర్వీసులో వుండి చనిపోతే వారిబిడ్డలకు, ఎడ్యుకేటెడ్ అయినా అన్‌ఎడ్యుకేటెడ్ అయినా ఏమిసదుపాయాలు కల్పిస్తున్నారు? ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు?

(శ్రీ) జె. వెంగళరావు :—ఇంతవరకు గౌరవ సభ్యులు అడగకుండానే జనరస్‌గా ప్రభుత్వం యివ్వడం జరిగింది. మొట్టమొదట ఫైరింగ్ అయినప్పుడు 1000 రూపాయలు యిచ్చారు. అదిగాక 4 వేలు యివ్వమని ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. చాలా వరకు పేమెంట్సు జరిగాయి. సంబంధిత కలెక్టర్లకు ఆర్డర్సు యివ్వడం జరిగింది. వారి కిత్ అండ్ కిన్‌కు యివ్వమని, ఇంకా కొద్దిగా ఎక్కడయినా యివ్వలేదేమో వాకు తెలియదు.

Sri Vanka Satyanarayana :— Sir, I may refer to page 37 (par: 4) of the Enquiry Commission Report on Cuddapah firing, which says:

4. Sri Gangulu, Sub-Divisional Magistrate was transferred to Cuddapah on 30-12-1972.....it was stated that there were wide rumours that Sri Gangulu was disciple of Sri R. Rajagopala Reddy, M.L A. and Ex-Minister, that they both hail from Rayachoti Taluk, That Raja Gopala Reddy was responsible for the promotion of Sri Gangulu from the post of Tahsildar to the post of Revenue Divisional Officer-cum-Sub-Divisional Magistrate despite an Anti-Corruption Bureau inquiry pending against him and that Raja Gopala Reddy got him transferred to Cuddapah Sub-Division with the previous assurance that he would support the integrationists' activities in general and Sri Raja Gopala Reddy's activities in particular. How far this is correct.....

Be that as it may, the posting of an officer with local interests wittingly or unwittingly after Sri Raja Gopala Reddy took charge as Minister seems to have furnished sufficient ground for such rumours and for the public in general suspecting the impartiality of Sri Gangulu, Sub-Divisional Magistrate..... అని రిపోర్టులో వుదహరించాము. రాజగోపాలరెడ్డి గారు 11-1-73 నాడు చార్జి తీసుకున్నారు. ఈ సబ్‌డివిజినల్ మెజిస్ట్రేటు 30-12-72 నాడు ట్రాన్సఫర్ అయ్యాడు. ఈయన మంత్రి పదవి పుచ్చుకున్న తరువాత ట్రాన్సఫర్ చేశాడని basing on this he was transferred. యింత యిన్‌జస్టిస్ వుండగా, ప్రింటు అయి వుంటే, అంత త్వరగా, న్యాయం చేశాడో అన్యాయం చేశాడో పరిశీలన చేయకుండా, అక్రమంగా తప్పు చేయకుండా వున్న వారిని శిక్షిస్తే అన్యాయం గాబట్టి పరిశీలన చేస్తారా ?

(శ్రీ) జె. వెంగళరావు :—జ్యుడిషియల్ ఎంక్వయిరీ రిపోర్టు వుంది, దానికి నేను అర్థం ఎట్లా చెప్పగలను. అంతే గాకుండా అనేక విషయాలు వున్నవి. ఆయన ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత యాక్షన్ తీసుకోబడుతోంది. దట్ ఈజ్ వాట్ ఎ ఫైనల్ థింగ్. రేపు ఆయన రీయిన్‌స్టేటు కావచ్చు, డిస్‌మిస్ కావచ్చు.

(శ్రీ) పి. వి. కె. రావు :—గంగూలి ఏ పరిస్థితులలో ఏ విధంగా మిస్ బిహేవ్ చేశాడో దౌర్జన్యకాండకు కారణ మయ్యాడో రిపోర్టులో సుస్పష్టంగా వున్నది. ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను; ఒక పక్షము గంగూలిని ప్రోత్సహిస్తున్నది, ఔనా, కాదా అని చెప్పమని అడుగుతున్నాను.

(శ్రీ) జె. వెంగళరావు :—నాకేమీ సంబంధము లేదు. రిపోర్టు బాగా చదువుకోండి. టేబుల్ మీద పెట్టాను.

(శ్రీ) ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—ఎంతోమంది ఆఫీసర్లు కార్యుల్ వున్న సందర్భములో యీ ఒక్క ఆఫీసరును మాత్రమే సస్పెండుచేసి మిగతా వారిని వదిలిపెట్టడము, అతనికి దుర్బల పరిస్థితి తీసుకురావలసిన పని ఏమి వుంది ? తప్పు చేశారని నిర్ధారణ అయితే ఎంక్వయిరీ తరువాత డిస్‌మిస్ చేయవచ్చు, సస్పెన్షన్‌ను రద్దు చేయవలసిన అవసరము వుందా, లేదా ?

(శ్రీ) ఎం. (శ్రీ)రాములు :—కడప పోలీసు పైరింగుగురించి జ్యుడిషియల్ రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టుపైన తుణ్ణంగా రెండు గంటలు చర్చ చేయవలసిన అవసరము వుంది. క్రిమినల్ ప్రొసీడింగ్సు చేయాలి. సస్పెన్షన్ కాదు.

(శ్రీ జె. వెంగళరావు :—ఏది న్యాయంగా వుంటుందో అదే చేయడం జరుగు తోంది, గౌరవ సభ్యులు చెప్పినట్లు సస్పెన్షన్ రద్దు చేయడమని గాదు, క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేయడమని గాదు. రిపోర్టు టేబుల్ మీద వుంది. స్పీకరుగారి యిష్టము.

(శ్రీ సి. వి. కె. రావు :—రెండు గంటలు చర్చకు అవకాశము యివ్వాలి.

(శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—తెలంగాణాలో అన్ని కేసులూ విత్‌డ్రా చేశామన్నారు. ఇంకా పది కేసులవరకూ మిగిలాయని ఉంది. అది వాస్తవమా ?

(శ్రీ జె. వెంగళరావు :—అన్ని కేసులూ విత్‌డ్రా అయివాయి. ఇంకేమీ లేవు.

Enquiry Into Police Firings On 2-1-73

511—

*3281 Q.–Sri C.V.K. Rao:— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether police opened fire in Nellore, Ananthapur and Nagayalanka near Masulipatnam on January 2nd, 1973;

(b) if so, the reasons for the same and the number of casualities;

(c) whether any enquiry was conducted into these firings; and

(d) if so, whether copies of the reports be placed on the Table of the House?

Sri J. Vengal Rao:—(a) Yes Sir.

(b) Police had to open fire in all the cases to disperse unruly mobs, to save public property and the lives of the police personnel on duty. The casualities were under:

Anantapur	One death
Nagayalanka	Nil
Nellore	Four deaths

(c) Magisterial enquiry has been ordered in all the three cases. The findings of the enquiry magistrates in respect of Nagayalanka and Anantapur have been accepted by Government. The Magisterial Enquiry Reports in respect of Nellore are awaited.

(d) No Sir.

(శ్రీ సి. వి. కె. రావు :—కడప పైరింగు విషయంలో జుడిషియల్ ఎంక్వయిరీ చేశారు, అక్కడ మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అంటే విచారణ చేసే వారూ ఆర్డరు యిచ్చిన వారూ ఒకరే. ప్రభుత్వం న్యాయం ధర్మం చూడాలి కదా. కాబట్టి వెంటనే జుడిషియల్ ఎంక్వయిరీ చేయించి నిజానిజాలు బయటపెట్టి ప్రజలకు న్యాయం రుజువు—అయ్యేట్లుగా చూస్తారా ?

(శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు జుడిషియల్ ఎంక్వయిరీ ప్రశ్న ఏమి ఉంది.

(శ్రీ సి. వి. కే. రావు :—ఎందుకు లేదు. Magisterial enquiry is not an enquiry.

(శ్రీ జె. వెంగళరావు :—రావుగురికి తెలుసు. ఎవరు ఫైరింగు చేయడానికి ఆర్డరు వేశారో వారే యింక్వయిరి చేయడానికి వీలులేదు.

ENQUIRY INTO POLICE FIRING IN KAKINADA

512—

*3274 Q.- Sri C.V.K. Rao:— Will hon. the Chief Minister be pleased to state.

(a) whether it is a fact that police opened fire on separate Andhra Agitators in Kakinada on 23rd January, 1973 twice;

(b) if so, the number of persons killed and injured in the firing; and

(c) whether any judicial enquiry was conducted into the firing?

Sri J. Vengal Rao:—Yes, Sir. Fire was opened on the three occasions on 23-1-1973 in Kakinada to disperse unruly mobs.

(b) Killed 1

Injured in firing 6

Injured in Lathi

Charge 3

(c) No, Sir. Magisterial enquiry has, however, been conducted in all the three incidents.

Sri C. V. K. Rao :—Will the Magisterial Enquiry Report be placed on the Table of the House ?

(శ్రీ జె. వెంగళరావు :—అవసరంలేదు జిస్టు చాలంచె చెబుతాను.

(శ్రీ సి. వి. కె. రావు :—జిస్టు ఏమిటో చెప్పండి.

(శ్రీ జె. వెంగళరావు :—తరవాత చెబుతానండి.

(శ్రీ సి. వి. కె రావు :—కాకినాడలో చాలా ఘోరంగా జరిగింది. అన్ ప్రొవాక్డ్ విషయం ఇది. చంపితె కాని ప్రజలు లొంగరని ఫైరింగు చేశారు. ఫైరింగు ఆర్డర్సు ఇచ్చారు....

(శ్రీ జె. వెంగళరావు :—కావాలంచె అది చెబుతాను. According to Rules also I have got certain privileges. The Sub-Divisional Magistrate, Kakinada who has conducted the enquiry has held that the opening of fire by the Police was justified and force used was minimum necessary and the Government have accepted the findings of the Enquiry Magistrate. The Government also considered that the police did a commendable job.

Sri C. V. C. Rao :—That cannot go on record, Sir. I question that. It is immoral, cruel and dastardly because I belong to Kakinada and I verified that thing and I know that thing.

(శ్రీ జె వెంగళరావు :—మిగిలిన చోట్ల జరిగిన ఫైరింగు విషయంలో రావుగారికి కోపం లేదు గాని కాకినాడ ఫైరింగు విషయంలో అంత కోపం ఎందుకండి ?

(శ్రీ సి. వి. కె. రావు :—వెంగళరావు గారు చాలా హోమ్యులు. వారు జుడిషియల్ ఎంక్వయిరి చేయించాలి. ఊరికే చెబితే నేను నమ్మను. వెంటనే జుడిషియల్ ఎంక్వయిరి చేయించాలని కోరుతున్నాను.

(జవాబులేదు)

OPENING OF FIRE ON HARIJANS IN PALLAMKURRU

513—

*3219-Q.—Smt. J. Eshwari Bai:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government are in receipt of a memorandum and telegrams about the opening of fire on innocent Harijans in Pallamkurru, East Godavari District on 28-8-73, as a result of which two persons died; and

(b) if so, whether any judicial enquiry was ordered as prayed for?

Sri J. Vengal Rao:—(a) Yes. But only one person died due to the firing on 27.8.73.

(b) No. but the Additional District Magistrate, East Godavari held a magisterial enquiry into the incident.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఆ వక మనిషి చనిపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ జె. వెంగళరావు:—ఫైరింగు వలన చనిపోయారు.

శ్రీ జె. ఈశ్వరీబాయి:—ఎందుకని ఫైరింగు జరిగింది?

శ్రీ జె. వెంగళరావు:—తూర్పుగోదావరిజిల్లా పలంకుర్రులో అక్కడున్న కాస్ట్ హిందూస్‌కు హరిజనులకు చాలా రోజులనుంచి తగాదా ఉన్నది. వారు అక్కడున్న రచ్చుతులపయిన దాడిచేశారు. పోలీసులు వెళ్ళారు. అప్పలస్వామి అను అతనిని అరస్టుచేశారు. అప్పుడు అతనిని అరస్టుచేసి తీసుకుని పోనీయకుండా అడ్డుపడి పోలీసులను కొట్టారు. అప్పుడు పోలీసులు ఫైరింగు చేశారు.

శ్రీ సి. వి. కె. రావు:—పలంకుర్రు విషయం నాకుతెలుసు. ఇది వర్కర్సుకు లాండులార్డ్సుకు మధ్య ఉన్న తగవు. వారు జీతాలు ఎక్కువగా కావాలని అడిగారు. లాండు లార్డ్సు ఇవ్వడానికి కూడా ఒప్పుకున్నారు. అప్పుడు కొంతమంది పెద్ద భూస్వాములు, రాజకీయనాయకులు వెళ్ళి ఒప్పుకోవద్దు అన్నారు. అప్పుడు వర్కర్సు సమ్మెచేశారు. నేమ గవర్నమెంటుకు టెలిగ్రాము ఇచ్చాను. అడ్వయిజరుకుకూడా టెలిగ్రాము ఇచ్చాను. తరువాత అరస్టుచేస్తే ఆ వర్కర్సు లొంగరని అరస్టుచేశారు. అరస్టు చేసినతను తప్పించుకుని పోయాడని మిగిలిన వారిని చంపారు. అరస్టు అయినతను తప్పించుకునిపోతే పోలీసులు అతనిని చంపాలికాని అమాయకులను చంపారు. కాస్ట్ హిందుస్‌కు హరిజనులకు మధ్య తగవు అంటున్నారు. అదికాదు. ఇప్పుడయినా జుడిషియల్ ఎంక్వయిరి చేయిస్తారా?

శ్రీ జె. వెంగళరావు:—రావుగారు చెప్పింది పూర్తిగా నిజంకాదు. ఈ ఘర్షణ చాలాకాలంగా ఉంది. అక్కడి వర్కర్సు మరే ఇతర సర్వెంట్సును అక్కడ పనిచేయడానికి రానివ్వడంలేదు. అప్పలస్వామిని అరస్టుచేస్తే అతనిని పోలీసులు తీసుకునిపోకుండా అటకాయించారు. పోలీసులుకూడా సరయిన ఫోర్సుతో వెళ్ళలేదవేది ఉంది.

(శ్రీ) యన్. వెంకటరావు (గోపాలపురం) :—పలంకుర్రు నా నియోజక వర్గం. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా అక్కడివారు మిగిలినవారి నెవ్వరిని అక్కడకు పనిలోకి రానివ్వడంలేదు. సి. వి. కె. రావుగారు చెప్పింది నిజంకాదు.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—ముఖ్యమంత్రిగారు కూడా వాస్తవం పూర్తిగా చెప్పలేదు.

(శ్రీ) జె. వెంగళరావు :—వారు మీ పార్టీవారూ మా పార్టీవారూ కారు.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—ఏ పార్టీవారూ కారు కాబట్టి న్యాయంగా పరిశీలన చేయించాలి. ఇది అగ్రికల్చరల్ లేబరు వేజెస్‌కు సంబంధించిన సమ్మె. యీ సమ్మె విచ్ఛిన్నం చేయడానికి జరిగిన ప్రయత్నములవలన జరిగిన ఘర్షణ ఇది. ఈ ఘర్షణ వారిమధ్య చాలాకాలంగా ఉండేదే విషయం తెలుసునా ?

(శ్రీ) జె. వెంగళరావు :—ఇది సుమారు పది సంవత్సరాలుగా ఉంది. ఇతర ప్రాంతాలనుంచి ఎవరిని సర్వెంట్సును అక్కడున్న వర్కర్సు రానివ్వడం లేదు. ప్రభుత్వము, పోలీసు కూడా సరయిన చర్య తీసుకోలేదనేది ఉంది.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఈ ఫైరింగు రెండవతేదీన జరిగింది. నేను ఎం. ఎల్. ఎ. గా తెలియచేస్తాను. కాంగ్రెసుకు చెందిన మనిషి దీనిలో బాధ్యులని నేను ప్రభుత్వముకు తెలియచేశాను. ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపించలేదు? మాది తప్పు అయితే విచారణ జరిపించవచ్చుకదా ? ఫైరింగు రెండవతేదీన జరిగింది. సమ్మె ఎంతకాలంనుంచి జరుగుతున్నది. ఎవరిని లొంగదీయలేక పోయారు. చివరకు ఫైరింగు చేశాడు. జుడిషియల్ ఎంక్వయిరి ఎందుకు చేయరాదు అని అడుగుతున్నాను.

3-30 p.m.

(శ్రీ) జె. వెంగళరావు :—(శ్రీ) సి. వి. కె. రావుగారి మీద నాకు నమ్మకం ఉంది. నిజంగా వారు అక్కడికి వెళ్లి చూసి చెబితే బాగుండేది. ఇందులో ఉన్న విషయం ఒక్కటే. ఫైరింగు ఎందుకు జరిగింది అనేది ఇంచాక మనవి చేసాను. అక్కడ ఎన్నో సిరీస్ ఆఫ్ ఇన్‌స్టాన్సెస్ జరిగినప్పుడు అతనిని అరెస్టు చేయడానికి వెళ్లినప్పుడు అతనిని అరెస్టు చేయకుండా, తీసుకొని వెళ్లకుండా పోలీసులమీద చాడిచేసి వాళ్లను కొడితే మెజిస్టీరియల్ ఆర్డరు ప్రకారం జరిగింది.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అతను సర్పంచిగా ఎన్నిక అయినప్పటినుంచి.....

(శ్రీ) జె. వెంగళరావు :—అంతకుముందు చాలాకాలంనుంచి ఉంది.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—చనిపోయినది ఒక్కరుకాదు. నలుగురు పెద్దమ్మను చచ్చిపోయారు. అటువంటప్పుడు జుడిషియల్ ఎంక్వయిరీ ఎందుకు చేయరు ?

(శ్రీ) జె. వెంగళరావు :—స్థానికంగా ఉన్న ఎమ్. ఎల్. ఎ. (శ్రీ) సి. వి. కె. రావుగారు ఒకరు అంటే మీరు కాదని అంటున్నారు. నేను ఏమి చెప్పను ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కాల్పులకు ఎవరు బాధ్యులు? వారిమీద యాక్షను ఏమి తీసుకున్నారు? చనిపోయిన వారి కుటుంబాలకు ఏమైనా సహాయం చేసారా?

శ్రీ సి. వి. కె. రావు :—జుడిషియల్ ఎంక్వయిరీ ప్రభుత్వానికి నష్టం ఏమిటి?

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు రిపోర్టులో నిజం చెప్పారు దానిలో లోపం ఏమైనా ఉంటే జుడిషియల్ ఎంక్వయిరీ వేయవచ్చు. అందులో లోపమేమీ లేదని ప్రభుత్వానికి విశ్వాసం ఉంది.

HOME GUARDS ORGANISATION

514—

*3519 Q.—Smt. J. Eshwari Bai :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the reasons for keeping the Home Guards organisation under the Police Department in our State, while in other States it is an independent organisation ; and

(b) the reasons for civilians not being taken and appointed to paid posts in the Home Guards Organisation in Andhra Pradesh ?

Sri J. Vengal Rao :—The Home Guards Organisation had been raised in this State in 1962, in the wake of Chinese aggression, at the instance of the Government of India. As the Home Guards have to be trained as a disciplined force and given sufficient experience in the use of arms and ammunition, the raising and training of the said force was entrusted to the Police Department, which is equipped with trained personnel, as in Tamil Nadu; and also to obviate huge expenditure involved in the creation of an independent Organisation. It is not correct to say that the Home Guards Organisation is an independent Organisation in all other States.

(b) The paid personnel entrusted with the raising and training of the Home Guards are drawn from the Police Department, as the Orgainisation is at present functioning under the overall control, superintendance and guidance of the Inspector General of Police. As long as the present arrangement continues, it is not possible to appoint civilian rank holders also to paid posts, as it involves unjustifiable financial commitment to Government.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—హోమ్ గార్డ్సు ఇండిపెండెంటు బాడీగా పని చేస్తే బాగుంటుంది. ఇతర రాష్ట్రాలలో—మహారాష్ట్ర, మైసూరులలో చేసినట్లు చేస్తే బాగుంటుంది. అందుచేత మన స్టేట్‌లోకూడా ఇండిపెండెంటు బాడీగా పెడితే బాగుంటుంది. దీనికి సెంట్రల్ గవర్నమెంటు, స్టేటు గవర్నమెంటు డబ్బు ఇస్తున్నారు. అది పోలీసు డిపార్టుమెంటుకు పోతుంది. అది వాళ్లకు సరిగా ఇవ్వడంలేదు. డ్యూటీలో ఉన్నప్పుడు 3 రు.లు ఇస్తున్నారు, ఆ ఇచ్చే 3 రు.లు సరిపోదు.

శ్రీ జె. వెంగళరావు :—కొన్ని రాష్ట్రాలలో ఇండిపెండెంటుగా ఉన్నది. ఇండిపెండెంటుగా పెట్టడంవల్ల ఎక్స్ట్రా ఎస్టాబ్లిష్‌మెంట్ సెట్ అప్ కావాలి. దీనిలో

ఖర్చు 50 % కేంద్ర ప్రభుత్వం, 50 % మనం భరిస్తున్నాము. పెరెడ్‌కు వస్తే ఒక రూపాయి. డ్యూటీలో ఉన్నప్పుడు 3 రు.లు ఇస్తున్నారు. ఇప్పుడు ఈశ్వరీ బాయిగారు చెప్పినట్లుగా ప్రయిసెస్ పెరిగాయి. కాబట్టి అది ప్రభుత్వం ఆలోచిస్తుంది.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సెంట్రల్ నుంచి, స్టేట్ నుంచి డబ్బు వచ్చే టప్పుడు తండిపెండెంటు బాడీగా పెడితే బాగుంటుంది.

(శ్రీ జె. వెంగళరావు :—ఇతరుల ఎక్‌స్పీరియన్సు చూసి ఆలోచిస్తాము.

Enquiry into beating by Police in Nayudupeta Police Station

515—

*3448-B Q. Sri Nallapareddi Srinivasulreddi :—Will hon. the Chief Minister be pleased to state:

(a) the number of persons taken into unlawful custody in the month of December, 1973 by the Police of the Nayudupeta Police Station in Nellore district;

(b) whether they were severely beaten in Police custody;

(c) whether it is a fact that the Medical Officer, Nayudupeta issued wound certificate; and

(d) whether the Chief Minister has received a representation from the M. L. A Gudur requesting to order for a judicial enquiry ?

Sri J. Vengal Rao :—A representation was received by the Chief Minister from Sri N. Srinivasulu Reddy, M. L. A along with a wound certificate. The allegation of torture and beating of Sri A. Kuber referred to in the representation, by Nayudupeta Police is now the subject matter of a magisterial enquiry. It will not be expedient to discuss the case at this stage.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—అధ్యక్షా, కనీసం నా పిటిషనులో ఉండే వివరాలైనా చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ జె. వెంగళరావు :—వారు ఇచ్చినటువంటి పిటిషను మీద ఎంక్వయిరీ ఆర్డరు వేసాను.

Cancellation of Income Tax Clearance Certificate Given to Mr. Ferror, Anatapur

516—

* 3451-J Q.—Sri Nallapareddi Srinivasulureddy:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Ananthapur Dist. Collector could manage to see that the income tax clearnce certificate issued to Mr. Vincent Ferror was cancelled by misleading the Income Tax Officer, Ananthapur that the visa given to Mr. Ferror has been cancelled;

(b) whether the visa was actually cancelled ;

(c) whether it is a fact that visa is valid upto 31-3-74 ; and

(d) if so, the reasons that made the Collector to give false information to the Income Tax Officer regarding the expiry date of the visa ?

Sri J. Vengala Rao :—(a) No Sir. (b) No Sir. (c) Yes Sir. (d) The Collector did not give false information of the Income Tax authorities. When the Income Tax authorities contacted the Collector, Mr. Ferror's visa was valid only till 31st July. 1973. It was in November, 1973 only that the visa was extended till 31-3-1974.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, విన్‌సెంటు ఫెర్రర్ అనంతపురంలో చాలా అవకతవకలు చేసినట్లు, బ్లాక్‌మార్కెట్టు చేస్తున్నట్లు పేపర్లలో చూస్తున్నాము. అందుచేత అతని వీసా ఎందుకు రద్దు చేయకూడదు ?

(శ్రీ) జె వెంగళరావు :—వారికి వీసా 31-3-1974 వరకు ఉంది.

EXTENSION OF STAY TO MR. FERROR

517—

*3452-R Q.-Sri V. Srikrishna (Put by Sri B. Yella Reddy) (Indurthi) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that State Government had extended the stay of Mr. and Mrs. Vincent Ferror, a Spanish Missionery of India despite strong recomendation to the contrary by the Dist.Magistrate Anantapur ;

(b) whether Ferror got away with impunity though large stock of gift wheat channelled through him has been caught being sold commercially and being smuggled out of the State ;

(c) whether there is any legal lacuna in this respect ;

(d) if so, the steps taken by the Govt. to remedy this situation ;

(e) the trusts that are operated by Mr. Ferror ;

(f) whether they have been registered under the provision of the endowment act ; and

(g) if not, the action taken thereon ?

Sri J. Vengal Rao :—(a) The Government have extended the Stay of Mr. and Mrs, Ferror upto 31st March, 1974.

(b) and (c) The Andhra Pradesh Gift Goods (Prevention of unlawful possession) Act, 1965, applies only to Gift Goods supplied to the Ceneral or State Government or any person on behalf of such Government. No prosecution could therefore be sustained against Mr. Ferror for alleged mis-use of Gift Goods under this Act. Proceedings have been taken under the I. P. C. in some cases.

(d) Steps are being taken to make necessary ammendments to the Gift Goods Act.

(e) Mr. Ferror is reported to be associated with :

(i) Rayalaseema Development Trust (ii) India for India Project. (iii) Navabharat Development Trust.

(f) No, Sir.

(g) Action is being taken to Register these trust under Andhra Pradesh Charitable and Hindu Religious Institution and Endowments Act, 1966.

Sri C. V. K. Rao :—Is it not a fact that Ferrer has become a terror, Sir ?

Sri J. Venga! Rao :—Terror to whom ? To Mr. C. V. K. Rao ?

Sri C. V. K. Rao :—To the Government.

(శ్రీ) డి. వెంకటేశం :—(శ్రీ) ఫెర్రర్‌కు 31-3-1974 వరకు వీసా పొడిగించినట్లు చెప్పారు. ఆయన ఇండియన్ సిటిజన్‌షిప్ అడిగే అర్హుడు కాదా.

(శ్రీ) జె. వెంగళరావు :—కాదు.

(శ్రీ) డి. వెంకటేశం :—ఎందుకంటే 5 సంవత్సరములు ఇతర దేశంలో ఉన్నప్పుడు.....

(శ్రీ) జె. వెంగళరావు :—అది గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఒప్పుకోవాలి.

(శ్రీ) డి. వెంకటేశం :—ఇప్పుడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఎంతవరకు ఉండడానికి అనుమతించారు ?

(శ్రీ) జె. వెంగళరావు :—31-3-1974 వరకు అని మరవి చేసాను.

8-40 p.m.

(శ్రీ) ఎన్. శ్రీరాములు :—'బి' కి సమాధానము చెపుతూ ఇండియన్ పీనల్ కోడ్ క్రింద కొన్ని తీసుకొన్నారని అన్నారు. దాని క్రింద కేసస్ రిజిస్టర్ చేశారా ?

(శ్రీ) జె. వెంగళరావు :—గిఫ్ట్ గూడ్సు యాక్టు క్రింద కొన్ని వర్తించితే, కొన్ని ఐ. పి. సి. క్రింద తీసుకొన్నారని అన్నారు.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—ఈ రకంగా దొంగ రవాణా చేసింది ఎన్ని టన్నుల గోధుమలు ? అందులో ఎంత పట్టుకొన్నారు ?

(శ్రీ) జె. వెంగళరావు :—ఆ క్వాంటిటీ వివరాలు నా దగ్గరలేదు. కొన్ని కేసులు పట్టుకొన్నారు విజిలెన్సు వాళ్లు.

(శ్రీ) బి. బపప్ప :—అనంతపురములో ఈ ఫెర్రర్ అనే ఆయన కొంతమందికే ఉపయోగపడినా డుగావి చాలామంది ప్రజానీకానికి ఉపయోగపడలేదు. ఆయన చాలా దుర్వినియోగము చేసినాడని కలెక్టరు కట్టుదిట్టాలు చేస్తే ఆయనేమో కోర్టులో వ్యాయ విచారణకొరకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు నేను వ్యాయంగా చేస్తానని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన అటువంటి ప్రయత్నం మీరు చేయరు. ఆయన గురించి చాలామందికి నష్టము వచ్చింది. బ్లాక్ మార్కెట్‌తో చాలా లాభము పొందుతున్నాడు. జిల్లాలో ఏ ఇద్దరు, ముగ్గురితో ఉపయోగ

పడినాడుగాని చాలామందికి ఏమీ ఉపయోగపడలేదు. వచ్చే ఎలక్షన్సులో లక్షలు ఖర్చు పెట్టి ఎం ఎల్. ఏ గా గెలిపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనిక అయనపైన గవర్నమెంటు ఏమైనా యాక్షన్ తీసుకొంటుందా ?

(శ్రీ జె. వెంగళరావు :—ప్రభుత్వము వారికి కొన్ని రెప్రజెంటేషన్సు ఎచ్చినాయి. అవి దృష్టిలో ఉన్నవి.

ALLEGATION AGAINST THE HOSPITAL AT VIDYANAGAR

518—

*3448-V-Q.—Sri Nallapa Reddy Srinivasul Reddy :—Will the hon. Minister for Health and Medical be pleased th state :

(a) whether the Prime Minister of India has referred to the Government of Andhra Pradesh recently the petition of Gudur MLA in which allegations have been levelled against the Hospital at Vidyanagar of Nellore district;

(b) what action has been taken by the State Government ?

The Minister for Health & Medical (Sri K. Rajamallu) :—(a) Yes Sir,

(b) The petition was referred to the Director of Medical & Health Services for enquiry and report. He reported that the aid amount was utilised fully for the construction of hospital buildings at Vidyanagar, Nellore District. A reply was accordingly sent to the Hon'ble Member in Government's Letter dated 30-1-1974.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నాకేమీ రిప్లయి రాలేదు. భారత ప్రధానికి పంపిన అర్జీలో ఉన్నటువంటి అల్లిగేషన్సు ఏమిటి, ఒక్కొక్క దానిమీద ఏమి చర్య తీసుకొన్నారో డి. ఎం. ఎస్. గాని ప్రభుత్వమువారుగాని, దయచేసి సెలవిస్తారా ?

(శ్రీ కె. రాజమల్లు :—మీ లెటరులో అంశాలు ఏమిటంటే, వీరికి కొన్ని లక్షల డబ్బు ఫారిన్ మిషనరీస్ నుంచి వచ్చింది. ఆ డబ్బు విద్యానగరు హాస్పిటల్ బిల్డింగు కట్టడానికి, ఎక్విప్‌మెంటు, ఇతర పరికరాలు కొనడానికి, వెంటనే అవసరమైన స్టాపును అపాయింట్ చేయాలని అది ఇవ్వడం జరిగింది. కాని ఇవన్నీ కూడ జరగలేదని మీ అప్లికేషన్‌లో ఉన్నది. దాన్ని గురించి వెంటనే ఎన్‌క్వయిరీ చేసి రిపోర్టు పంపించవలసిందిగా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసరు, వెల్లూరు, వారిని డి. ఎం. అండ్ హెచ్. ఎస్ కోరారు. అదే విధంగా వారు రిపోర్టు పంపించడం జరిగింది. వారి రిపోర్టు ప్రకారం, అక్కడ మెయిన్ బిల్డింగు కట్టడం జరిగింది. ఇది చాలా పాత ఇన్‌ఫర్మేషన్, 73 వాటిది.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అప్పటి ప్రశ్నకు జవాబు వచ్చింది. ప్రయిం మినిస్టరుకు పిటీషన్ వచ్చిన తరువాత ఎన్‌క్వయిరీ చేయబడలేదు.

(శ్రీ కె. రాజమల్లు :—ప్రయిం మినిస్టరుకు పంపిన ఉత్తరము డి. ఎం. అండ్ హెచ్. ఎస్. కు ఫార్వార్డ్ చేయడం జరిగింది. వారు డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్

హెల్త్ ఆఫీసరుకు పంపించడం జరిగింది. వారి రిపోర్టు, ఇది 28-8-73 న తెప్పించాను. యేడు నెలల క్రిందటి ఇన్ ఫర్మేషన్.

(శ్రీ) నల్లపురెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—పోయిన నెల పంపించానండి నా లెటరు. అయినా అసలు ఈ విద్యానగర్ లో నిర్మాణంలో ఉన్నటువంటి హాస్పిటల్ ఎంతకాలమునుంచి నిర్మాణములో ఉన్నది? ఏయే దేశాలు ఈ వైద్య సంస్థకు విరాళాలు ఇచ్చినారు? ఆ విరాళాలన్నిటికి బ్యాంకు అకౌంటు ఉన్నదా? ఆ విరాళాలన్నీ దుర్వినియోగము చేశారు.

(శ్రీ) కె. రాజమల్లు :—ఇప్పుడు ఒకటే ఇన్ ఫర్మేషన్. ఒక హాస్పిటల్ బాడీ ఏర్పాటు చేసి a Board known as Board for the World of West Germany..... 45 వేలు రూపాయలు ఇచ్చినట్లు ఉన్నది. ఆ డబ్బు అంతా ఈ కన్స్ట్రక్షన్‌కు ఖర్చు అయినట్లు లెక్కలు చూపుతున్నాయి. (శ్రీ) బాలకృష్ణా రెడ్డిగారు 60 వేల రూపాయలు డొనేషన్ ఇచ్చినటువంటిది కూడ ఖర్చు అయినట్లు లెక్కలు చూపుతున్నాయి.

(శ్రీ) నల్లపురెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—అసలు రెండున్నర లక్షలు ఖర్చు కాలేదని తెలిసింది. వైగా ఇంకొక దేశమునుంచి చెక్కు వచ్చింది. అది కూడ డ్రా చేసినారని మా ఇన్ ఫర్మేషన్. 78 ఆగస్టు నాటి సమాచారము మీరు ఇస్తున్నారు. గత నెలలో పంపించిన ప్రశ్న ఇది కనుక ఇది మరల పునర్విచారణ చేయాలి. అసలు బ్యాంకు అక్కౌంటు ఓపన్ చేయకుండా ఉపయోగము చేసుకొన్నారు వచ్చిన డబ్బంతా కూడ. అసలు చెక్—మెజర్ మెంటు జరగలేదు. ఇప్పుడు ఆ బిల్డింగుకు ఇచ్చినటువంటి డబ్బును పూర్తిగా ఖర్చు పెట్టుకొన్నారు. ఇతర దేశాలు ఇచ్చినటువంటి డబ్బు అంతా ఈ విధంగా దుర్వినియోగము చేస్తూ ఉంటే మన దేశము చాలా చులకనగా చూడబడుతుంది. కనుక దీనిని పూర్తిగా పునర్విచారణ చేయిస్తారా?

(శ్రీ) కె. రాజమల్లు :—ఇతర దేశాలనుంచి డబ్బు వచ్చినట్లు ఇన్ ఫర్మేషన్ లేదు. ఐ. జి. పి. చేత కూడ ఎన్ క్వయిరీ చేయించడం జరిగింది. వారి ప్రకారం కూడ బయటినుంచి డబ్బు వచ్చినట్లు వివరాలు లేవు. అయినప్పటికి, మళ్ళీ ఒకసారి ఇన్వెస్టిగేషన్ చేయించి మొత్తము ఇన్ ఫర్మేషన్ తీసుకువచ్చి పెడతాను.

(శ్రీ) నల్లపురెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—ఇది డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసరుకు ఇన్వెస్టిగేషన్‌కు ఇస్తే చాలదు. ఇది చిన్న విషయము కాదు. ప్రత్యేకంగా దీనికోసరకు ఎవరినైనా పెద్ద ఆఫీసరును సి. ఐ. బి. నుంచిగాని ఇతర శాఖాగాని వేసి ఇన్వెస్టిగేషన్ చేయించాలి.

(శ్రీ) కె. రాజమల్లు :—అట్లే చేయిస్తాను. ఇక్కడనుంచి పెద్ద ఆఫీసరును ఎవరినైనా పంపించి ఇన్వెస్టిగేట్ చేయిస్తాను.

HEALTH SUB-CENTRE AT DINDI PROJECT

519—

*3452-K-Q. Sri B. Rama Sarma (Put by Sri Vanka Satyanarayana) :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) when the Health Sub-centre at Dindi Project in Devarkonda Samithi Nalgonda District was started ;

(b) whether a Doctor was appointed since the inception of the Health Sub-Centre ; and

(c) the reason for not appointing a Doctor in that hospital, so far ?

Sri K. Rajamallu —(a) The Health Sub-centre at Dindi Project in Deverakonda Samithi was started on 7-6-73.

(b) No. Sir.

(c) The post of Family Planning Doctor has been vacant since the centre was opened. As the Government of India issue instructions neither to create new posts nor to fill up vacant posts, it has not been filled up.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఫిలప్ చేయవద్దన్నారు అని అన్నారు. దానిని రీలాక్సేసి ఎందుకు డాక్టరును అపాయింట్ చేయకూడదని ?

(శ్రీ) కె. రాజమల్లు :—దానికి వేరే ఏర్పాట్లు చేస్తున్నాము.

(శ్రీ) ఎ. హనుమంతరావు (కొవ్వూరు) :—ఈ ఒక హాస్పిటలే కాదు, చాలా చోట్ల ఇటువంటి ఉపకేంద్రాల నిర్మాణము జరిగింది. జరిగితే తరువాత వాటిని ఉపసంహరించుకోవడం జరిగిందా ?

(శ్రీ) కె. రాజమల్లు :—అది వేరే ప్రశ్న వేస్తే చెప్పుతాను.

PENSION TO THE TEACHERS OF AIDED SCHOOLS

520—

*3453 (V) Q.—Smt. T. E. S. Ananda Bai (Gannavaram):—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Teachers of the aided schools are given the benefit of pension under the liberalised pension scheme;

(b) whether the Government propose to extend the same benefit to the Non-teaching staff of the aided schools ; and

(c) if not, the reasons therefor ?

(The Minister for Education) Sri M. V. Krishna Rao:—

(a) Yes Sir.

(b) The question of extending of Andhra Pradesh Liberalised Pension Rules to non-teaching staff of Aided Secondary Schools is under examination of Government.

(c) Does not arise.

3-50 p. m. (ఎ) అవునండి ? (బి) ఆ విషయం పరిశీలనలో ఉంది. (సి) ఉత్పన్నము కాదు.

శ్రీమతి టి.ఇ.ఎస్.ఆనందభాయి :— ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు యీ పరిశీలన ఎప్పటిలోగా ముగించగలరో తెలియజేస్తారా?

శ్రీ ఎం.వి.కృష్ణారావు : —దీనిపైన ఇన్ ఫర్మేషన్ అడిగాము. వచ్చిన తర్వాత చూస్తాము.

శ్రీ ఎ.శ్రీరాములు :—సెన్సస్ అన్నది సోషల్ సెక్యూరిటీ మెజర్. డిలే చేయకుండా తొందరగా ఆర్డర్ ఇవ్వటం అవసరము. ఆ విధంగా ఆర్డర్ ఇస్తారా ?

శ్రీ ఎం.వి.కృష్ణారావు :—ఫర్దర్ ఇన్ ఫర్మేషన్ అడిగాము. అదివచ్చిన తర్వాత చేస్తాము.

శ్రీ డి.వెంకటేశం :—టీచింగ్ స్టాఫ్‌కు సెన్సస్ సౌకర్యం కలుగజేశారు. నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడ యీపథకము ఎంతో అవసరము కాబట్టి ఎంత కాలానికి పరిశీలన పూర్తిచేసి వారిని దృష్టిలోకి తీసుకొంటారు ?

శ్రీ ఎం వి.కృష్ణారావు :— వీలైనంత త్వరలో, ఎంత ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ అవుతుందన్నది ఇన్‌ఫర్మేషన్ అడిగాము.

శ్రీ డి వెంకటేశం :—ఎంతకాలంలో ఆర్డర్ పాస్ చేస్తారు ? మీ టరమ్‌లోపల పాస్ చేస్తారా ?

శ్రీ ఎం.వి.కృష్ణారావు :—తొందరగానే చూస్తాము,

PAYMENT OF SALARIES TO THE TEACHERS OF S.N.R. HIGH SCHOOL, SANATHNAGAR

521—

*3450 (O)–Q.–Sri Mohd. Rajab Ali (Khammam) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Management of the S. N. R. High School in Sanathnagar, Hyderabad is not paying salaries in full to teachers while obtaining their signatures for the full amount ;

(b) if so the steps proposed to be taken by the Government against the Management for their illegal acts ; and

(c) whether the Govt. propose to take over the Management of the said High School to protect the interests of innocent teachers ?

Sri M. V. Krishna Rao :—(a) No Sir.

(b) Does not arise

(c) No Sir

(ఎ) లేదండి. (బి) ఉత్పన్నంకాదు. (సి) లేదండి.

(శ్రీ) మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, ఇపుడు మంత్రిగారు చెప్పింది యథార్థము కాదు. కట్టుకథలతో కూడుకొన్నదానిని ఇక్కడి చదవటంవలన అన్యాయం జరుగుతుంది. వాస్తవంగా ఉన్నవిషయాలు, దీని పర్టిక్యులర్స్ నేను మీ ముందు ఇవ్వటానికిసిద్ధంగా ఉన్నాను. మీరు క్రిందివారు ఇచ్చిన సమాధానంపై అధారపడి కట్టుకథలు ఆన్సర్ చేయటం సరైనది కాదు. మంత్రిగారు లేదు— అని చెప్పేబదులు మీరు దీనిని ఎందుకు స్వాధీనం చేసుకొన్నారు? వారికి పూర్తి వేతనాలు ఎందుకు ఇవ్వరు?

(శ్రీ) ఎం.వి.కృష్ణారావు :— అధికారులు ఎంక్వయిరీ చేశారు. రిపోర్టు, పంపించారు. దానినిబట్టి చెబుతున్నాను. మీరు ఏదైనా చెప్తే దానినికూడ ఎంక్వయిరీ చేయిస్తాము.

(శ్రీ) డి.వెంకటేశం :—ఆ స్కూలులో సరిగా జీతాలు ఇవ్వటంలేదనే ఆరోపణ ఉంది. ఎందుకు ఆ మేనేజ్‌మెంటుకు డబ్బు ప్రభుత్వం ఇవ్వాలి? ప్రభుత్వం ఎందుకు ఆ స్కూలు తీసుకోగూడదు? ప్రభుత్వం దృష్టిలో ఆ యాజమాన్యం ప్రభుత్వం తీసుకొనే అభిప్రాయం ఉన్నదా?

(శ్రీ) ఎం.వి.కృష్ణారావు :—యాజమాన్యం తప్పుచేస్తే చర్య తీసుకొంటాము అన్నాను. ఏదైనా ఇన్‌ఫర్మేషన్ ఉంటే ఇవ్వండి, ఎంక్వయిరీ చేయిస్తాము అన్నాను.

Teachers Selected and allotted under Jobs for Half a Million' Scheme in Visakhapatnam

522—

*3178 Q.—Sri P. V. Ramana (Anakapalli) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) the No. of B. Ed. Teachers selected and allotted to Municipalities, Panchayat Samithies and Zilla Parishad in Visakhapatnam Dt. by the District Education Officer, Visakhapatnam under 'Job for Half a Milion' Scheme ;

(b) whether all of them were appointed by the concerned institutions ; and

(c) if not, the reasons therefor ?

Sri M. V. Krishna Rao :—

(a) Municipalities	44
Panchayat Samithies	143
Zilla Parishad	32
Total :	219

(b) Yes. Out of 219 B. Ed. Assistants, 201 reported for duty.

(c) Does not arise.

(ఎ) మునిసిపాలిటీస్ 44, పంచాయితీ సమితులు 143, జిల్లాపరిషత్తులు 32 మొత్తం 219 మందిని సెలక్ట్ చేయటం జరిగింది.

(బి) ఈ 219 లో 201 మంది డ్యూటీలో జాయిన్ అయినారు.

(సి) ఉత్పన్నం కాదు.

(శ్రీ) పి. వి. రమణ :—వారికి ఎలాట్ చేసిన తర్వాత వెంటనే ఎఐసార్ చేశారా? లేక డిలే చేశారా? డిలే చేయటానికి కారణం ఏమిటి?

(శ్రీ) ఎం.వి.కృష్ణారావు :—పరుసగా ఎపాయింట్ చేస్తున్నారు. 251మందిని ఎపాయింట్ చేశారు. సెలక్ట్ చేయబడినవారిలో ఇంకా 16 మందిని ఎపాయింట్ చేయాలి. లేటెస్ట్‌గా వారిని ఎపాయింట్ చేసివుండవచ్చును.

(శ్రీ) పి.వి.రమణ :—అధ్యక్షా, వెంటనే ఎఐసార్ చేసుకోవటంలేదు. అది స్టేటు గవర్నమెంటు డబ్బుకాదు. సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తున్నడబ్బు. ఎందుకు ఎఐసార్ చేసుకొనటానికి రెఫ్యూజ్ చేస్తున్నారు?

(శ్రీ) ఎం.వి.కృష్ణారావు :—ఎవరు రెఫ్యూజ్ చేస్తున్నారు?

(శ్రీ) పి.వి.రమణ :—మునిసిపాలిటీలు, సమితులు కూడ రెఫ్యూజ్ చేస్తున్నవి. అనకాపల్లి మునిసిపాలిటీకి ఆరుగురిని ఎలాట్ చేస్తే ముగ్గురినే ఎఐసార్ చేశారు. ముగ్గురిని రెఫ్యూజ్ చేసారు. అట్లా ఎందుకు చేయాలి? అది సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చినడబ్బుకదా. ఎలాట్ చేసినవారందరిని వెంటనే తీసుకొనేటట్లు ఆర్డర్ పంపుతారా?

(శ్రీ) ఎం.వి. కృష్ణారావు :— ఎవరినీ రెఫ్యూజ్ చేస్తున్నట్లు తెలియదు. మొత్తం ఎలాట్ చేయబడిన అందరిని చేర్చుకొనేటట్లు మేము ప్రయత్నం చేస్తాము.

ACCOMMODATION TO THE M. L. AS. IN GOVERNMENT TRAVELLERS BANGALOW

523—

*3447 A Q.—Sri Ch. Parasuram Naidu (Parvathipuram) :—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether it is a fact that by virtue of G. O. regulating the precedence of accommodation in Government Travellers and Inspection Bungalows, the legislators are placed in the 6th Rank of precedence far below the officers ;

(b) if so, whether the Government will consider placing legislators in 3rd Rank immediately after the Minister ; and

(c) whether the Government will review the G. O. to rationalise it and suit it to present day state of things ?

Sri Ch. Venkata Rao :—(a) Yes, Sir.

(b) and (c) :—The Government have reviewed the matter and they consider that the existing order of precedence does not require any revision.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి) :—అధ్యక్షా, [illegible] గవర్నమెంట్ గెస్ట్ హవుస్‌లలో అవమానింపబడుతున్నారు. గుంటూరులో ఎన్. ఎస్. కెనాల్స్ గెస్ట్‌హవుస్ వుంది. ఈవెల ప్రారంభంలో నేను [illegible] వెళ్ళాను. అక్కడ గతులు [illegible] అక్కడి [illegible] ఇంజనీర్ చెప్పినదే గదిఇవ్వను అని అన్నాడు. అట్లా [illegible]

వాని ఇవ్వడంలేదు అన్నాడు. ఒక గంట ఘర్షణ జరిగిన తర్వాత గదిఇచ్చాడు. తరువాతిరోజు వెడితే అప్పుడు అసిస్టెంట్ ఇంజనీర్ ఉండికూడ మంచిరూమ్ ఇవ్వకుండా, వానకొట్టే రూమ్ ఇచ్చాడు. గవర్నమెంట్ గెస్ట్ హౌస్‌లో శాసనసభ్యులు అవమానించబడుతున్నారు. ఆర్డర్ ఇన్ ప్రైయారిటీ చేంజ్ చేస్తారా ?

(శ్రీ సి. హెచ్. వెంకట్రావు :—ఆర్డరు ఆఫ్ ప్రైయారిటి చేంజ్‌చేయడానికి అవకాశంలేదని చెప్పటం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లు అది సక్రమంగా జరగకుండా, సరైన పైపుములో ఆ గదులు ఇవ్వకపోతే చర్యతీసుకోబడుతాయి. ఆ గెస్టుహౌస్ అసిస్టెంటు ఇంజనీరు కంట్రోలులో ఉంచబడింది.

Mr. Chairman:–According to the protocol, whatever is the place of the M. L. As. it must be maintained.

Sri Ch. Venkat Rao:—Yes Sir. It should be maintained. It should not be violated. Strict instructions will be given not to violate the protocol.

Mr. Chairman :—If your G. O. is contrary to the protocol ?

Sri Ch. Venkata Rao :—I. Bs. and Travellers Bungalows are rented for touring officers. They are not expected to stay with anybody in the Districts. However, we can stay with anybody, whereas it is not safe for the officers to stay outside. So the priority should be maintained.

(శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :—ఆ ప్రయారిటీ లిస్టు ఇక్కడ చెబుతారా ?

(శ్రీ సి. హెచ్. వెంకట్రావు : —Priorities:

(1) Ministers and Deputy Ministers of the Union and State Governments, Speaker, Lok Sabha. Chairman of Rajya Sabha, Deputy Speaker, Lok Sabha, Deputy Chairman Rajya Sabha, Speaker, Legislative Assembly, Chairman, Legislative Council; Deputy, Speaker, Legislative Assembly, Deputy Chairman, Legislative Council of the State Legislature.

(2) Parliamentary Secretaries of Ministers

(3) Members of Board of Revenue, Inspector General of Police and Collectors.

(4) Heads of Departments having jurisdiction throughout the State.

(5) Gazetted Officers of the Revenue Department, Deputy Inspector General of Police, Superintending Engineers, Conservators of Forests and other Gazetted Officers of Government who have jurisdiction over more than one revenue district, Recruiting officers of rank of Lt. Col; Assistant Recruiting officer Rank Captain; Recruiting Medical Officer Rank Captain and Military Officers of Indian Army, Navy and Air Force.

(6) Members of the State Legislature, Lok Sabha and Rajya Sabha and Chairman and Vice-Chairmen of Zilla Parishads.

Below that there are still other categories also.

Sri A. Sreeramulu:—We are concerned with item 6 only.

*(శ్రీ) కొండాలక్ష్మణ్ బాపూజీ :—ప్రోటోకల్ ప్రకారం ప్రెయారిటీ ఏమివుంది ?

(శ్రీ) సి. హెచ్. వెంకట్రావు :—ఆ ఇన్‌ఫర్మేషనులేదు.

మిస్టర్ చైర్మన్ :—మంత్రిగారు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం పార్లమెంట్ మెంబర్స్‌కు తర్డ్‌ప్లేసు ఇచ్చారు.

(శ్రీ) సి. హెచ్. వెంకట్రావు :—పార్లమెంట్ మెంబర్సుకు తర్డ్‌ప్లేసు ఇవ్వలేదు. పార్లమెంట్ మెంబర్సుకు, ఎం. ఎల్. ఏస్‌కు ఆరవప్లేసు ఇవ్వటం జరిగింది.

(శ్రీ) ఎ. శ్రీరాములు :—పార్లమెంటరీ సెక్రటరీకి సెకండ్‌ప్లేసువుంది. ఆ పార్లమెంటరీ సెక్రటరీ పోస్టులేదు. ఆ సెకండ్‌ప్లేసులో లెజిస్లేటర్సును, ఎం. పి. లను ఎందుకు పెట్టకూడదు ? గెజిటెడు ఆఫీసర్సు అన్నారు. ఇపుడు తహశీల్‌దారు గెజిటెడు ఆఫీసరు. వెటర్‌నరీ అసిస్టెంటు సర్జను గెజిటెడు ఆఫీసరు, వారికికూడ లెజిస్లేటర్సుకు పైన ప్రెయారిటీ ఇచ్చినపుడు ఈ లెజిస్లేటర్సును, డెమాక్రసీని మనం గౌరవించినట్లు అవుతుందా ?

Have you any regard for democracy or the elected persons in giving them the 6th place?

Sri Ch. Venkata Rao:—With due respect to the hon. Member, Gazetted Officers of the State Government comes under 7th category having jurisdiction of the whole State or more than one Revenue Division.

Sri A. Sreeramulu:—Tahsildars would be given above M·L·As. I cannot understand how the hon. Minister goes on supporting preference being given over the member of the Legislative Assembly or the Parliament. Why don't you change those rules and why don't you give proper place to the elected persons.

4-00 p. m.

Sri Ch. Venkat Rao:—You are misunderstanding, Sir. The officers are not expected to stay in private houses. నేను సపోర్టు చేయడం లేదు. ఉన్న డిఫికల్టీ చెపుతున్నాను. Order of priority చేంజ్ చేయడానికి అవకాశంలేదని చెప్పలేదు. ఉన్నప్రాక్టీసుయిది; డిస్ట్రిక్టులో గవర్నమెంటు గెస్టు హౌసెస్ బంగళాలుఉండి ఆఫీసర్సు ప్రయివేటు హౌసెస్‌లో ఉన్నపుడు ఇబ్బంది అవుతుంది.

మిస్టర్ చైర్మన్ :—అది లేనప్పుడు ఎక్కడికి వెళతారు ?

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి (వాయల్పాడు) :—ప్రోటకోల్ మార్చాలి అని సభఅంతా ఏకగ్రీవంగా ప్రకటించినప్పుడు లెజిస్లేటర్సును 6వ కాటగిరిలో పెట్టడం చాలఅవమానకరం. మార్చడానికి ప్రయత్నంచేస్తారా ?

(జవాబులేదు)

(శ్రీ) కె. రంగదాస్ (కొల్లాపూర్) :—మంత్రుల స్నేహితులు, కంట్రాక్టర్స్‌కు ఏ కాటగిరీలో చేర్చి యివ్వబడుతున్నాయి ?

(శ్రీ) సి. హెచ్. వెంకట్రావు :—ఏ కాటగిరీలో లేరు.

(శ్రీ) కె. రంగదాస్ :—చాలచోట్ల కంట్రాక్టర్స్ వాళ్ళ వస్తువులతోసహా కొన్ని నెలల వరకు ఉంటున్నారు. మినిస్టర్స్ స్నేహితులు అయితే ఏ కాటగిరి క్రిందనో వారం 10 రోజులు ఉంటున్నారు. లెజిస్లేటర్స్ వెడితే తృణీకరింపబడుతున్నారు.

(శ్రీ) సి. హెచ్. వెంకట్రావు :—ఖాళీగా ఉన్నప్పుడు యివ్వకుండా జాప్యం చేస్తున్నారు. ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ వాయిదేట్ చేస్తున్నారు. స్ట్రిక్టు యిన్‌స్ట్రక్షన్స్ యివ్వబడినాయి. స్ట్రిక్టుగా పాటించాలని చెప్పాము, నా దృష్టికి వచ్చినాయి. ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వబడినాయి.

(శ్రీ) కోన ప్రభాకరరావు :—ఇది క్వశ్చన్ ఆఫ్ ప్రయారిటి. తాసిల్దార్స్, రెవిన్యూ ఇనస్పెక్టర్స్‌కన్న ఎక్కువగా చేశామంటే సంతోషపడతాము. మరొక సారి చూడాల్సిన అవసరం యున్నది.

ఇద్దరూకూడా 10 లక్షల రూ లు అప్పు అడిగారు. కాని ఎవనేవారిపయిన ప్రేమకో ఆయనకు అవసంగా 10 లక్షల రూ.లు ఇచ్చారు. యీ విషయంలో కర్నిట్ గేట్ నిమిత్తం 490 కి పెంచాలి. చెబుతున్నారు. దానికి ఫారిన్ బేరింగ్సు కావాలి. కంపెనీవారు ముందుపడ్డి 6 గేట్సు వేసినతరువాత ఫారిన్ బేరింగ్సు లేవు అన్నారు. బొంబేకంపెనీవారు తరువాత లైసెన్సు కావాలన్నారు ఫారిన్ ఎక్స్‌చేంజి కావాలన్నారు. 26 గేట్సుకు 6 గేట్సు వేసినతరువాత ఫారిన్ ఎక్స్‌చేంజి కావాలంటె 20 లక్షల రూ.లు ఫారిన్ ఎక్స్‌చేంజి నిమిత్తం ఖర్చు చేశారు. అదనంగా ఇప్పటికి 9 లక్షల 40 వేల రూ.లు ఖర్చుచేశారు. ప్రభుత్వ పర్మిషను లేకుండా 9 లక్షల 40 వేల రూ. లు ఇంజనీర్సు రిలీజుచేశారు అది రాబట్ట లేదు. ఇట్లాంటి కథలన్నీ, వాస్తవాలన్నీ తీసుకొని రావాలంటె నాగార్జునసాగర్ ప్రాజక్టులో అయితేనేమి, అలాగే కుడి, ఎడమ కాలువల విషయంలో అయితేనేమి, శ్రీశైలం ప్రాజక్టు విషయంలో అయితేనేమి నాదగ్గర ఉన్న లెక్కలప్రకారం 50 కోట్ల రూ. లు ప్రభుత్వంయొక్క ధనం దుర్వినియోగం అయింది. కాబట్టి ప్రభుత్వంవారు దీనినిగురించి జుడిషియల్ ఎంక్వయిరీ చేయించాలి. లేకపోతే ఇతర రాష్ట్రాలనుంచి చీఫ్ ఇంజనీరును ఎవరినైనా తీసుకొనివచ్చి ఎంక్వయిరీ చేయించాలి. అలాగ చేయకపోతే ఈ డబ్బు సద్వినియోగం అవుతుందనే నమ్మకం ప్రజానీకానికి వుండదని మనవిచేస్తున్నాను మన రాష్ట్రంలో కాలువలకు సంబంధించిన విషయమే కాకుండా ఇతర విషయాలు అనేకం వున్నాయి. అందులో ఒకటి పోలీసుల వ్యవహారం—లంచగొండి వ్యవహారం. రాష్ట్రం అంతా లంచగొండితనం వ్యాపించి వుందని సభ్యులందరూ చెప్పారు. ముఖ్యమంత్రిగారు పదవి తీసుకొనడంతోనే లంచగొండి ఆఫీసరులను సహించనని అన్నారు. ప్రకటనలుఅయితే రాష్ట్ర ప్రజా వీకాలికి ఒకరకమైన ఉల్యూజను క్రియేటు చేసినమాట వాస్తవం మంత్రివర్గం మారింది లంచగొండితనానికి వ్యతిరేకంగా గట్టిగా ఫైట్ చేస్తాతని ప్రజలు ఆశించారు. కాని ఇప్పుడు ప్రజలు ఆచరణలో ఏమి చేస్తున్నారో గమనిస్తున్నారు. ఆచరణలో పెట్టడానికి చర్యలు తీసుకుంటే నమ్ముతారు. లేకపోతే నమ్మరు. కొన్ని కేసులు మీముందు పెడుతున్నాను, ఈ విషయాలలో మీరు ఏమి చేసారో ఆత్మపరిశీలన చేసుకోండి. మీరు కిషన్‌సింగ్ అనే ఎస్.పి. గార్డినిపోస్పెండు చేశారు. ఆయన ఒంగోలులో ఎస్.పి. గా 28 రోజులు పనిచేసారు. అప్పుడు కాన్‌స్టేబుల్సును హెడ్ కాన్‌స్టేబుల్సుగా ప్రమోట్ చేయడానికి చెస్టు వచ్చింది. హెడ్ కాన్‌స్టేబులుగా ప్రమోటు చేయడానికి 1వ కాన్‌స్టేబులుదగ్గర రు. 500 ల లంచం తీసుకున్నాడు. కాని ఆయన ఈ నోటీసు 28 రోజులకే ట్రాన్స్‌ఫర్ అయ్యారు. అప్పటికి ఆ చెస్టు కంప్లీటు కాలేదు. మోడబ్బు మాకు తిరిగివేయమని ఆ ఎస్.పి. గారిని కాన్‌స్టేబుల్సు హెరాస్ చేసారు. ఈ విజిలెన్సు ప్రభుత్వానికి తెలిసినప్పుడు అప్పుడు ప్రభుత్వంవారు ఎంక్వయిరీ చేయించారు. ఆయన కాన్‌స్టేబుల్సుదగ్గర లంచం తీసుకున్నాడని రుజువు అయింది. కాని ఆయనను పనిష్ చేసారా? ఆయన ఎక్స్‌ట్రా పుచ్చుకున్నాడు? ఏంటుకు కేసు పెట్టలేదు. ఆయనమీద? అట్టువంటప్పుడు మీరు ప్రకటనలు చేస్తె ఏమి విలువ వుంది. అట్లాగే శ్రీనివాసాచారిగారు వున్నారు. ఆయన అవినీతం తీసుకున్నాడని

5.30 p.m.

తేలింది. ఈయన ఐ.ఎ.ఎస్. ఆఫీసరు ఆయన ఆయనయొక్క ఆస్థిని అటాచ్ చేసే అధికారం లేదని పిటిషను పెట్టారు ఆయన డిస్క్రిమినేషను అని పెట్టాడు. ఇదే గవర్నమెంటులో ఏ ఐ.ఎ.ఎస్. ఆఫీసరు లంచం తీసుకున్నప్పుడు ప్రభుత్వం పట్టుకున్నప్పుడు వాళ్ళ ఆస్థులను అటాచ్ చేయకుండా వాళ్ళ ఆస్థిని అటాచ్ చేస్తున్నారని ఆయన 2, 3 కేసులు చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు గోవిందరాజన్ ఒంటితో దొరికినప్పుడు, డబ్బుతో దొరికినప్పుడు ఆయన ఆస్థిని అటాచ్ చేయలేదు. ఆయన్ని తీసుకొనడానికి ఈ కేసును బ్యాక్ చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ చెప్పే ఇచ్చారు లంచగొండితనంయొక్క రెండు స్టాండర్డ్సు వుండడానికి వీలులేదు ఒక్కటే స్టాండర్డు వుండాలి మీరు శ్రీనివాసాచారి, గోవిందరాజన్‌గార్ల ఆస్థిమీద ఎందుకు అటాచ్ చేయలేకపోయారు తగువాళ్ళు శ్రీ నారాయణరావుగారు మని డైరక్టర్ ఆఫ్ ప్రింటింగు అన్నారు ఆయన ఇంటిమీద ఎ సి బి. వాళ్లు దాడిచేస్తే 8 లక్షల రూపాయల కాష్ దొరికింది 2, 3 డైమండ్సు దొరికాయి. 150 ఫారిన్ లిక్కర్ బాటిల్సు దొరికాయి. ఆయనమీద కేసు పెట్టారా? విజిలెన్సు సెల్ వారు ఏమి చేస్తున్నారు? మన సెక్రటేరియట్ ఏమి చేస్తున్నది? అదే ట్రెజరీలో డెప్యూటీ డైరక్టరగా యుండి.సి. నుంచి ప్రమోటు అయ్యారు. ఆయనదగ్గర 6 లక్షల రూపాయలు దొరికాయి. ఆయన విషయం ఏమి చేసారు? ఈ కొత్త ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఇలాగే విజయవాడలో డి.సి టి.ఓ. దొరికాడు. ఆయన డబ్బు ఏమైనా అటాచ్ చేసారా? చేయలేదు. అధికారులు లంచాలతో పట్టుబడుతూ వుంటే వారిని సస్పెండు చేయకుండా యెందుకు వుంటున్నాము? అనేకమంది మంత్రులు యింటర్‌ఫియర్ అవుతున్నారు. ఈ విషయం నాకు తెలుసు. అధికారులు పట్టుబడితే అతను మావాడు సస్పెండు చేయవద్దని అనేకమంది మంత్రులు జోక్యం చేసుకొంటున్నారు. పోలీసు ఆఫీసర్లను, రెవిన్యూ ఆఫీసర్లను చేరదీసే మెంబర్సు ఈ మంత్రివర్గంలో ఉంటే రాష్ట్రంకాని ప్రజలు కాని ఏమి అయిపోతారు? మనదేశం బాగుపడాలంటే మనం ఇచ్చే డబ్బు సక్రమంగా ఖర్చు కావాలంటే ఈ లంచగొండితనం అనే మహామ్మారిని మనం సరిచేయాలి. లేకపోతే మన రాష్ట్రం బాగుపడదని మనవిచేస్తున్నాను. లేకపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొనవలసివస్తుందని మీకు నేను మనవిచేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో ఎ. సి. బి.ల యొక్క డైరక్టర్సుకు ఐ. జి. పి. స్టేటస్ ఇస్తారు. మనం ఇచ్చామా? అలాగ కేరళలోను, మహారాష్ట్రలోను ఇచ్చారు. ఎ. సి. బి. లో మంచి ఆఫీసర్లను సెలక్టు చేయాలి. 4 జిల్లాలకు ఒక డి. ఎస్. పి, ఒక జిల్లాకు ఒక ఎస్. ఐ. ఉంటే ఎట్లా కేసులు పట్టుకుంటారు? అందుచేత మీరు యాక్టును మార్పు చేయండి. ప్రతి జిల్లాకు ఎస్. పి. ని ఒకరిని పెట్టండి. ప్రతి డివిజనుకు డి ఎస్.పి ని పెట్టండి. ప్రతి తాలూకాకు ఒక సి. ఐ.ని పెట్టండి. వాళ్లకు ఇన్ సెంటివ్ క్రింద ఇతర డిపార్టుమెంటు ఎకంటె ఎక్కువ జీతాలు ఇవ్వండి వాళ్ళకు జీపులు ఇవ్వండి అవస్థి ఇచ్చి వారి కార్యక్రమాలను నిర్ణయించండి. ఈ రకంగా మనం ఈ డిపార్టుమెంటును స్ట్రెంథెన్ చేసి వాళ్ళకు ఇండిపెండెంటు పవర్సు ఇవ్వండి. ఇచ్చి కేసులు దొరికినప్పుడు రాజకీయ నాయకులు ఇంటర్‌ఫియర్ అయితే లాభంలేదు అలాగ ఇంటర్‌ఫియర్ కాకుండా ఒక బిల్లును తీసుకొనిరండి. ప్రతి ఎమ్.ఎల్ ఎ

ఆస్తి, ప్రతి మంత్రి ఆస్తి పబ్లిక్ ప్రాపర్టీ చేయాలి. అలాగే ప్రతి ఆఫీసరు మీద, అందరి యొక్క యాక్టివిటీసు మీద చెక్ ఉండాలి. అప్పుడుకాని కరప్షను పోదని మనవిచేస్తున్నాను. లంచం తీసుకునే ఆఫీసర్లకు ఇన్ప్లూయన్సు ఎక్కువ ఉంటుంది అతడు అందరికీ నమస్కారములు చేస్తాడు. అందుచేత ఈ విషయాల గురించి మీరు బిల్లును తీసుకొనిరావాలి. పవర్సు మార్చాలి. అప్ గ్రేడ్ చేయాలి. అప్ గ్రేడ్ చేసి మనమీద కూడా మనం చెక్ పెట్టాలి. అట్లా చేయకపోతే మనం ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా అది సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. తరువాత కోర్టుల గురించి చెప్పాలి. అది పెద్ద ఫార్సు. ఆర్టికల్ 216 క్రింద హైకోర్టు ఈ జిల్లా జడ్జిలను 40% డైరక్టుగా లాయర్సు నుంచి రిక్రూట్ చేయాలి. 60% సబ్ జడ్జిల నుంచి రిక్రూట్ చేయాలి. 7 సంవత్సరాల సర్వీసు ఉన్న లాయర్సును సెలక్టు చేయాలి. అది హైకోర్టు రికమెండు చేయాలి. రికమెండు చేసిన తరువాత గవర్నమెంటు ఆమోదించి అపాయింటుమెంట్సు ఇవ్వాలి. ఆర్టికల్ 216 క్రింద ఆ పని చేయాలి. 233/1/ క్రింద. 233/2/ క్రింద చేయాలి. ఇది ఫుల్ ఫిల్ చేయాలి. ఈమధ్య ఒక ప్రహసనం జరిగింది. హైకోర్టు అంటే చీఫ్ జస్టీసు లేకపోతే బెంచ్ కాదు. హైకోర్టు మీన్స్ చీఫ్ జస్టీస్ ప్లస్ ఆల్ జడ్జస్. 5-40 p.m

వాళ్ళంతా కూర్చొని చేయాలి వాళ్ళు అయిదు జడ్జస్‌తో ఒక సబ్ కమిటీని వేశారు. దానికి ఇంటర్ వ్యూ పిలిచారు. ఇంటర్ వ్యూలో 290 మంది అప్లికేషన్సు పెట్టారు. వారిలో ఆరుగురి లిస్టు ఒకటి తయారుచేసి పంపించారు, ఆ ఆరుగురు తెలివైనవాళ్లు, అందుకోసం వీళ్ళను సెలక్టు చేయమని చీఫ్ సెక్రటరీగారికి పంపించారు. పంపిస్తే, ఈలోగా హైకోర్టు బార్ అసోసియేషన్ వాళ్లు, సిటీ బార్ అసోసియేషన్ వాళ్లు అయ్యా ఈ ఆరుగురు చాలా మర్చార్లులు, వీరిమీద చాలా కేసులు ఉన్నాయి, ఈ ఆరుగురిని సెలక్టు చేయడం చాలా తప్పు అని తీర్మానం చేసి గవర్నరుకు పంపించారు. అప్పుడు చీఫ్ సెక్రటరీగారు హైకోర్టు చీఫ్ జస్టీసుగారిని అడిగారు, ఏమిటయ్యా ఇది ఈ తీర్మానాలు ఏమిటి ఎక్స్‌ప్లెయిన్ చేయమన్ని. అప్పుడు చీఫ్ జస్టీస్ ఏమి ప్రవాశారంటే చీఫ్ సెక్రటరీగార్కికి. హైకోర్టు బార్ అసోసియేషన్ వాళ్ళు, సిటీ బార్ అసోసియేషన్ వాళ్ళు ఏమైతే ప్రవాశారో అది చాలావరకు కరెక్టు అని ప్రవాశారు. అది కరెక్టు అని ప్రవాసిన తరువాత దానికి రెక్టిఫై చేయాలి కదండి, చేయలేదు. గవర్నమెంటు ఏమి చేశారంటే, ఇదేమిటి ఈ ఆరుగురిని సెలెక్టు చేయడం ఏమిటి, ఈ బార్ అసోసియేషన్సు ఈ విధంగా తీర్మానాలు పాస్ చేయడం ఏమిటి, ఆ తీర్మానాలు కరెక్టు అని చీఫ్ జస్టీసు చెప్పతున్నారు ఏమిటిదంతా అని గవర్నమెంటు సస్పెన్సులో పడి మూడు మాసాలు స్టాండింగ్ బ్లాక్ పడింది. ఈలోగా మన చీఫ్ జస్టీసుగారు గవర్నరుగారిని కలిశారు అని పేపర్లలో వచ్చింది, ఆల్ ఇండియా రేడియాలో కూడా వచ్చింది. వారు ఈ లిస్టు ఇచ్చారు. అదేమిటి ఈ ఆరుగురి పనికిరాని వారు ఉన్నారు కదండి, ఆ ఆరుగురిలో ఇద్దరిని తీశారు అయన. తీసి కొత్తవాళ్లు నలుగురి పేర్లు ఇచ్చి ఈ వళ్లుగుర్ని తే వాగుంటుందని రెకమెండ్ చేశారు. అప్పుడు ఇక పాపులర్ మినిస్ట్రీ వస్తుంది అనగానే సెక్రటరీగారు కంగారుపడిపోయారు, చీఫ్ సెక్రటరీగారు కంగారుపడిపోయారు. మినిస్ట్రీ వస్తుంది అనగానే జి.ఓ. రీకాల్ చేసి ఈ ఆరుగురు సెలక్టు అయ్యారు అని హైకోర్టుకు పంపించారు. అప్పుడు తెలి

ముఖ్యమంత్రిగారు స్వేరింగు సెర్మనీ ఆదివారం జరుగుతుంది; అనంగా చీఫ్ జస్టిసు గారు ఈ ఆరుగురికి ఉద్యోగాలు వచ్చాయని మీరు జాయిన్ అయిపోండని ఆ అరు మందిని పంపించారు. వారు చేరిపోయారు. మరి ఇది హైకోర్టు చేసు వలసిన పనా? హైకోర్టు చేయకూడదు. హైకోర్టు చేసినదానిని మనము ఆమోదించ లేను కదండి. ఎందుకంటే. "సీజర్స్ వైఫ్ ఈజ్ అబవ్ సస్పిషన్" అలాగు హైకోర్టు ఏమిచేసినానరే, అది మనము న్యాయము అనుకోవాలి కదా. ఇదేమి న్యాయము? కనుక ప్రభుత్వము దీనిని ఎన్కౌంటర్ చేయాలి, ఎందుచేత ఈనాటకము జరిగిందని. మరి హైకోర్టే ఇలా చేస్తూ ఉంటే ఇక డిపార్టుమెంటు ఏమి చేస్తుంది? ఇదంతా వాస్తవము. కావలసివస్తే ఆ డేట్సు, కరస్పాండెన్సు కూడ నేను ఇస్తాను. ఇక్కడ చాలామంది మన మిత్రులు, గౌరవసభ్యులు ఉన్నారు. నేను చెప్పింది వాస్తవమో కాదో చెప్పవచ్చు. ఇప్పుడు రిట్సు పడినాయి. ఇవన్నీ కూడ ఛాలెంజ్ చేస్తున్నారు. మొత్తము హైకోర్టు అంతా కూర్చొని సెలక్ట్ చేయవలసింది పోయి 5 మంది జడ్జస్ వారిని సెలక్ట్ చేశారు. వానిని లా యర్సే మో ఛాలెంజ్ చేస్తే, ఇద్దరిని జడ్జస్ను చేస్తారు.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాన్యం):—వంకా సత్యనారాయణగారు అన్నిటిలో వంకలు పెట్టవచ్చుగాని అసలు కాన్స్టిట్యూషన్ ప్రకారం కాండక్ట్ ఆఫ్ ది హైకోర్టు జడ్జస్ను మనము అసెంబ్లీలో చర్చించే దానికి వీలులేదు అనేటటువంటిది ఒకటి తెలుసుకొన్నారా అని. తరువాత కాన్స్టిట్యూషన్ ఆఫ్ ది బెంచస్ అనే డానిలోకి వారు దిగుతున్నారంటే ఆశ్చర్యంగా ఉన్నది. Constitution of the Benches is entirely left to the Chief Justice and it cannot be questioned. According to rules, a Writ may be heard by a single Judge or at the best by a Bench consisting of two Judges. తరువాత, వారు చెప్పుతున్నారు "ది మ్యాటర్ ఈజ్ సబ్ జుడిస్" అని. ఇటీజ్ పెండింగ్ కనుక దాన్నిగురించి వివరంగా చర్చించి ఎవరిపైనగాని దోషారోపణ చేయడం ఏ మాత్రము సమంజసముగా ఉండదేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ వంకా సత్యనారాయణ:—సంతోషమండి. నేమ చెప్పిన వివరాలు ఏమీ ఖండించకుండా లీగల్ పైటున మనము అలాగున అనకూడదని చెప్పడంతో వాకు చాలా ఆనందంగా ఉన్నది. అయితే, ఈ హౌస్‌కు లిమిట్స్ ఏమీ లేవు. ఈ హౌసులో ఉన్న సభ్యులు ఎవరైనారే, వారు జడ్జస్ గాని, మంత్రులుగాని ఎవరైనాగాని వారు ప్రజాస్వామికానికి విరుద్ధంగా ప్రవర్తన చేసివప్పుడు రైట్ కంట్రోల్ ఎఫ్. ఎల్. ఏ కు వర్తించకపోతే ప్రజాస్వామికానికి గ్యారెంటీ లేదని మనవి చేస్తున్నాను. సుప్రీంకోర్టు కూడ ఒక సందర్భంలో మన పంజీవరెడ్డిగారు స్పీకరు గాకిని నోటీసు ఇచ్చినప్పుడు ఒక జడ్జిమెంటు ఇచ్చినదన్న మాట. అసెంబ్లీ సభ్యులుగాని, పార్లమెంటు సభ్యులుగాని, హైకోర్టు జడ్జస్‌గాని ఎవరైనాగాని మనము ప్రజాస్వామికములో నిర్ణయించుకొనివటువంటి రూల్సుకు భిన్నంగా ప్రవర్తిస్తే వారిని. క్రిటిసైజ్ చేయడంలో తెనుకాడితే ప్రజాస్వామికానికి ముప్పు అని కూడ చెప్పడం జరిగింది. అందుచేత ఈ అభిప్రాయాన్ని అయిటం పైట్టగలుగుతామని

మనవిచేస్తున్నాను. అందుచేత ఇది కరెక్ట్ అవునా కాదా అని పరిశీలన చేయడానికి ప్రభుత్వానికి అధికారము ఉన్నది. కనుక పరిశీలన చేయండి మా దగ్గర పైల్సు ఉన్నాయి, నేను చెప్పిన తతంగమంతా ఒకసారి చూడమని మనవిజేస్తూ ఇక కొన్ని జిల్లా విషయాలు మాత్రం మనవి చేస్తూ ముగిస్తాను. ఆహోర సమస్య గురించి మీకు తెలుసు. నేను పశ్చిమ గోదావరి జిల్లావాడిని. మేము సంవత్సరానికి మూడున్నర లక్షల టన్నుల ఎగుమతి స్తూఉంటాము జిల్లాకు పోను. కాని ఇప్పుడు అక్కడ చాలా కుర్చర పరిస్థితి ఉన్నది. ఇప్పుడు అక్కడ ధాన్యములేదు. ఇప్పుడు చెప్పాము, అయ్యా ఒకే జోను చేయకండి, చెక్ పోస్టు ఎత్తి వేయవద్దు, ఎత్తి వేస్తే ప్రమాదము అని చెప్పాము. లేదు ధరలు తగ్గుతాయని అన్నారు తాత్కాలికంగా తగ్గినాయి. కాని ఇప్పుడు సిటీలోను ఒకటే రేటు, ఏలూరులోను ఒకే రేటు, కాకినాడలోను ఒకే రేటు. ఈ రకంగా విపరీతంగా ధాన్యము ధర పెరిగిపోయింది. ఈ నాటికి జట్టికి 70 రూపాయలు కొంటామని కోయకుండానే అడుగుతున్నారు అన్న మాట; సెకండ్ కారుకు మిల్లర్లు. అందుకోసం ఒకటే మార్గము. ఆల్ ఇండియాకు మనము ఆదర్శ పాయంగా ఉండాలని కోరుతున్నాను ఆహారం విషయంలో మన రాష్ట్రము సెల్ఫ్—సఫిషియంట్ కాబట్టి ధరలు పెరిగిపోకుండా మన ప్రజానికానికి అందుబాటులో ఉండాలంటే మన రాష్ట్రములో లేకోవర్ తప్పదు. లేకోవర్ అనగానే డబ్బు ఎక్కడిది, స్టాఫ్‌కు డబ్బు ఎక్కడిది అంటారేమో. అట్లూ అక్కరలేదు. మిల్లర్లు అందరూ కూడ సిద్ధంగా ఉన్నారు. మా గోడవున్ను వాడుకోండి, మాకు బస్తాకు 3, 4 రూపాయలు ఇవ్వండి, మేము ఆడుతాము, నిలవ పెడతాము అంటున్నారు. అలాగు మొత్తము ధాన్యము, తా మనము ప్రొక్యూర్ చేసి, గోడవున్ను అన్నీ మనమే అప్పుతీసుకొని మన స్టేట్ బఫరును క్రియేట్ చేయక పోతె ఈ రాష్ట్రములో ఉన్నటువంటి ధరలను మనము కంట్రోల్ చేసుకోలేము. కనీసం బియ్యంయొక్క రేటును కంట్రోలు చేయండని మనవిచేస్తున్నాను. పంపిణీ విధానము మీద కంట్రోలు, అలాగే ఈ స్టేట్ బఫర్‌ను క్రియేట్ చేయడంకోసం మనము ప్రొక్యూర్ మెంట్ చేసి—మనము మిల్లులు తీసుకోనక్కరలేదు, గోడవున్నుమ మనము తీసుకోనక్కరలేదు, బస్తాకు 2, 3 రూపాయలు బాడుగ ఇచ్చామంటే బోలెడంత లాభాలు వస్తాయి. ఆ రకంగా ఒక పార్షియల్ కంట్రోల్సు, ఒక పార్షియల్ లేకోవర్ తీసుకొన్నప్పుడు ఈ ధరలను కంట్రోలు చేసుకగలుగుతాము లేకపోతే చేయలేము. ఇప్పుడు మన మంత్రిగారు ఒక లిస్టు చెప్పాము ఇన్ని వేల డిపోలు పెడతాము అని. కాని పట్టణాలను మినహాయించి జిల్లాలలో ఎక్కడా కూడ ఈ వ్యవసాయదారులకు డిపోలు మనిషేయడంలేదు. ఇప్పుడు 1 వ తారీఖుమంచి ఏమైనా పనిచేస్తారేమో కాని ఇప్పటివరకు ఏ డిపోలు లేవు. ఎక్కడా కూడ ఇంకా ఇవ్వలేదు. కాబట్టి ఇప్పటికైనా పనిచేయవచ్చు ఇన్ని డిపోలు ఉన్నాయని ప్రకటన చేయవచ్చు దయచేసి. విషయము ఇస్తే మాని ఈ రేట్లు కంట్రోలు కాదు. అట్లాగే ఈ రైతాంగము మీద మళ్ళీ మా గోదావరి కృష్ణా గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాలలో నాలుగు పన్నులు కట్టాలి, ఇరిగేషన్ బెటర్‌మెంట్ లెవీ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరివాళ్లకు, రెండు జిల్లాలకు ఇరిగేషన్

కృష్ణా, గుంటూరువాళ్లు. ఇది గాక పెనాల్టీను, ఈ రకంగా ఎకరాకు 250,800 రూపాయలవరకు కట్టవలసిన పరిస్థితి ఉన్నది. సెపరేట్ ఉద్యమంలో చెప్పాము రైతులకు, మీరు పన్నులు కట్టవద్దు, మన గవర్నమెంటు వచ్చి చేస్తుంది. ఒకవేళ కడితే మాకు కట్టండిఅని చెప్పడం జరిగింది. అందుచేత మన రైతాంగం ఈ సంవత్సరం పన్నులు కట్టడం అక్కర లేదని మానివేశారు. అడ్మినిస్ట్రేషన్ కొలాప్సు అయింది కదా? అంతకుముందు హైకోర్టుకు వెళ్లి స్టే ఆర్డరు తీసుకోవడం జరిగింది. ఈ డ్రయివేజ్ సెస్సు క్రింద, బ్యారేజీ సెస్సు క్రింద ఈ రకంగా నాలుగు యేళ్లనుంచి అక్యూములేట్ అయి రైతు 200, 300 రూపాయలు కట్టవలసి వస్తుంది. ఇది కట్టకపోతే అది రైతాంగముయొక్క తప్పుకాదు. ఇది మన నాయకులయొక్క తప్పు, వారిని మనము ప్రోద్బలము చేశాము. ఆ విధంగా ప్రోద్బలముచేసినవారు ప్రభుత్వములో కూడ ఉన్నారు ఇప్పుడు. అందువలన, మనది తప్పు కాబట్టి 5 ఎకరాలు లోపల ఉండేవారిని బలవంతం చేయవద్దు అని చెప్పాలి.

5.50 p.m.

గవర్నమెంట్‌కు బాకీ ఉన్న చిన్న రైతుల పొలాలకుఎదురుగుండా—ఇంకా కోతలు రాక పూర్వమే జండా పాతారు. నీవు గవర్నమెంట్‌కు బాకీ ఉన్నావు. బాకీ చెల్లించిన తర్వాతనే నీవు కోయవలసిఉంటుంది అని అక్కడ జండా పాతారు. వెట్టివానిని అక్కడ కావలా పెడుతున్నారు. వాడికి రోజుకు 5, రు.లు కూలి ఇస్తున్నారు. అది చాలా అధర్మము. నాలుగైదు ఎకరాల లోపు వారు పన్ను బకాయిలు ఉంటే వారినుండి గ్రేడెడ్‌గా వసూలుచేయాలని, వారు గ్రేడెడ్‌గా కట్టాలని మనం ఆర్డర్ పంపించకపోతే చిన్న రైతాంగం నలిగిపోతున్నారని మనవి చేస్తున్నాను. ఇక పై పుధరలు పెరిగిపోయాయి. రెండవపై పు పోలీసు దెబ్బ్లు జండాలు పాతటము. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు రైతాంగం వారికి స్వయంగా చెప్పుకొన్నారు. చిన్న వారిని బలవంతం చేయవద్దని మనవి చేస్తున్నాను. అట్లా బలవంతం చేయకుండా ఉంటే-ప్రొక్యూర్‌మెంట్ విషయంలో ఎంత ధాన్యం కావాలో అంత ధాన్యం మీకు రైతులు ఇస్తారు. నేను నర్సాపురం, తణుకు తాలూకా కేసులు మీ దృష్టికి తీసుకువచ్చాను. రెవిన్యూ అధికారులు చిన్నివారిపై ఎక్కువ వత్తిడి, పెనాల్టీ చేస్తున్నారు. జాలర్స్ పెడ్యూల్డ్ట్రయిబ్స్‌కంటె చాలా వెనుకబడి ఉన్నారు. వారిని పెడ్యూల్డ్ కాస్ట్‌లో చేర్చమని మన ప్రభుత్వంవారు కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేశారు. అది ఇంకా కేంద్రప్రభుత్వం ఆమోదించలేదు. విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు జిల్లాలలో సముద్రానికి 5 మైల్లో లోపు ఉన్న కోస్టల్ వరియాను బాక్ వర్డ్ వరియాగా డిక్లేర్ చేసి, బాక్‌వర్డ్ వరియాకు వచ్చే లాభాలు వారికి ఇవ్వకపోతే ఆ ప్రాంతం డెవలప్ కాజాలని మనవిచేస్తున్నాను. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలుతప్పా డబ్బు ఉన్న ప్రాంతాలని అనుకొంటారు. ఆ జిల్లాలలో కొన్ని ప్రాంతాలు చాలా బాక్‌వర్డ్‌గా ఉన్నాయి. సముద్రము వెంబడి ఉన్న తీర ప్రాంతములలో రోడ్స్ ఉండవు. హాస్పిటల్స్ ఉండవు. మ్యాల్స్ ఉండవు. అడవులలో నివసించే పాకనాటి కాపులు, ఇతరులను పరిస్థితిలో వారులు ఉన్నారు. వారికి

షెడ్యూల్డ్ కాస్ట్‌గా డిక్లేర్ చేయండి. అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు తీసుకొని మనం డెవలప్ చేయకపోతే వారు నష్టపడతారు. వారికి కేటాయించిన నైలాన్ చారం డిప్యూటీ డైరెక్టర్. బి. డి. ఒ, లు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అది ఎంక్వయిరీ చేయండి. ఎక్సైజ్ డిపార్టుమెంటువారు కల్లు పాటలు పెడుతున్నారు. వారికి ప్రయివేటు ఆర్మీ ఉంది. ఆ ప్రయివేటు ఆర్మీ ఊళ్ళో ఎవరైనా సారాకాస్తుంటే పట్టుకోవచ్చును. కాని, బ్రిటిష్ వారిరోజుల్లో మలబారుపోలీసువచ్చి ఊరుమీదపడి అందరిని కొట్టేవిధంగా ఈ ప్రయివేటు ఆర్మీ ఊళ్ళమీదపడి అందరిని కొట్టేస్తున్నారు. వారికిసపోర్టు పోలీసు డిపార్టుమెంటు, ఎక్సయిజు డిపార్టుమెంటు. ఈ రకంగా గ్రామ గ్రామంలో దాడులుచేస్తున్నారు. ఆ ప్రయివేటు ఆర్మీ వచ్చినతరువాత, వీరుకూడ గ్రామాన్ని రక్షించుకోటానికి వీరు వేరే ప్రయివేటుఆర్మి తయారుచేయటం వారు వీరు కొట్టుకోవటం లా అండ్ ఆర్డర్ సమస్య రావటం జరుగుతున్నది. అది ప్రభుత్వదృష్టికి వచ్చింది. ఈరకమైన ప్రయివేటు ఆర్మీని మీరు చక్ చేయకపోతే గ్రామాలలో అన్యాయాలు, అక్రమాలు జరుగుతాయని మనవిచేస్తున్నాను. పోలీసువారికి రేఫిల్ పెట్టి డి. ఐ. జి. చేత, ఎస్. పి. చేత, డి. ఎస్. పి. చేత సబ్ ఇన్స్‌పెక్టర్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌చేత పోలీసు డిపార్టుమెంటుచేత ఎన్నోలక్షల రూపాయలు కలెక్టు చేయిస్తున్నారు. ఇక పోలీసువారికి అన్‌సోషల్ ఎలిమెంట్ మీద కంట్రోలు ఉంటుంది? పోలీసు డిపార్టుమెంటు ఎవరిదగ్గరనుండి డబ్బు కలెక్టుచేస్తున్నారు? బ్రాకెట్ కంపెనీ వారిదగ్గరనుండి, పేకాట కంపెనీల వారిదగ్గరనుంచి, బ్రోతల్ హవుసెస్ వారిదగ్గరనుండి అండర్ గ్రౌండు వారివద్దనుంచి డబ్బు కలెక్టు చేస్తున్నారు. ఒక పెట్టుబడిదారువద్దకు ఎస్. పి. వెళ్లి మీరు 2 వేల రూపాయల టికెట్సు కొనాలి అంటున్నారు. ఆయన కొంటున్నారు. రేపు ఆపెద్దమనిషి ఏదైనా తప్పుచేస్తే ఈ పోలీసు ఆఫీసరు పట్టుకోగలరా? పట్టుకొనలేరు. సబ్ ఇన్స్‌పెక్టర్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ విపరీతంగా కలెక్టుచేస్తున్నారు. అది క్రమంగా ఎకౌంటు చేస్తున్నారా? లేదు, లా అండ్ ఆర్డర్ కాపాడవలసిన పోలీసు డిపార్టుమెంటు వారు రేఫిల్ పడుపుతూ సోసైటీలోఉన్న పోపిడి వర్గాలదగ్గరకు యాంటీ సోషల్ ఎలిమెంట్సు దగ్గరకు వెళ్లి డబ్బు కలెక్టుచేస్తే అసలు ఈ స్టేటు నిలబడుతుందా అన్నది ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. గతంలో జరిగిపోయింది ఏదో జరిగిపోయింది. భవిష్యత్తులో పోలీసు చేత రేఫిల్ పెట్టించి డబ్బు కలెక్టుచేయించటం అరికడితేతప్ప పోలీసులో డెసిప్లైను వుండదు, పోలీసు అంటె పబ్లిక్‌కు నమ్మకం ఉండదు. 2 వేల 3 వేల రూపాయల టికెట్సు ఎవరుకొన్నారు? ఎవరైతే బ్లాక్‌మనికి కారకులో, ఎవరైతే మర్డర్స్‌కు కారకులో వారు, దొంగసారాయి తయారుచేస్తున్న వారు, గేంబ్లింగ్ డెన్స్, బ్రోతల్ హవుసెసు మెయిన్‌టెయిను చేస్తున్న వారు వేలకోలది రూపాయల పోలీస్ రేఫిల్ టికెట్సు కొన్నారోలేదో పరిశీలనచేయండి. పోలీసు ఈ కార్యక్రమం చేయటంవల్ల డిసిప్లిన్ పోయింది. లా అండ్ ఆర్డర్ పోయింది. సమాజంలో పీకర్ సెక్షన్స్‌కు ప్రమాదం సంభవించదని మనవి చేస్తున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లాలో డి. సి. ఎం. ఎస్.కు ఫర్టిలైజర్స్ అమోనియా కొన్ని వేల టన్నులు కేటాయించారు. ప్రభుత్వంవారు 50 పర్సెంటు సొసైటీలకు ఇవ్వండి, మిగతా 50 పర్సెంటు డి సి.ఎం.ఎస్. ప్రెసిడెంట్ ఇష్ట ప్రకారం ఇవ్వండి అని చెప్పారు. మా డి సి.ఎం.ఎస్ ప్రెసిడెంట్ మొత్తం అమోనియా సొసైటీలకు ఇవ్వకుండా వ్యక్తులకు పంచిపెట్టారు. ఏ రూలు లేకుండా, ఆ పుచ్చుకొన్నవారికి బాలం ఉన్నదా, లేదా, అని చూడకుండా నీవుతీసుకుపోయి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకోమని చెప్పి తమకు ఇష్టమైనవారికి అమోనియా ఇవ్వటం జరిగింది. వచ్చిన అమోనియా కోటా నూటికి 90 వంతులు బ్లాకులో అమ్ముకొన్నారు. ఆ ప్రెసిడెంట్ స్వయంగా అమ్ముకోలేదు. వారికి డబ్బు అక్కరలేదు. వారి బృందానికి ప్రతి ఒకటికి 10 టన్నులు, 80 టన్నులు చొప్పున ఇచ్చిన ఘటనలు ఉన్నాయి. అసలు వారికి వ్యవసాయం ఉన్నదా చెరకుతోట ఉన్నదా, పై యిల్డింగ్ ఉన్నదా అన్నది చూడలేదు. ప్రభుత్వం 50 పర్సెంట్ సొసైటీలకు ఇవ్వమని చెప్పిన ఆర్డర్‌ను యీ డి సి ఎం.ఎస్ ధిక్కరించారు. ప్రభుత్వం ఎంక్వయిరీచేసి యీ విధానాన్ని ఆరికట్టదు? ముఖ్యమంత్రిగారు తనవారైనా, తన స్నేహితులైనా అన్యాయం చేస్తే ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటారని నాకు తెలుసు. ఈ విషయంలో యాక్షను తీసుకొంటారా, లేదా అని అడుగుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో డి.సి ఎం.ఎస్.కు వచ్చిన అమోనియా ఆ ప్రెసిడెంట్‌గారి చుట్టాలు పెట్టిన కొత్త కొట్లోకి పోయింది. ఉప ముఖ్యమంత్రిగారు స్పెసిఫిక్ కేసు చెబితే చర్య తీసుకొంటామన్నారు. నేను యీ స్పెసిఫిక్ కేసు చెబుతున్నాను. ఇది ఎంక్వయిరీచేసి—నేను చెప్పింది వాస్తవం అవునో కాదో తేల్చి నా గౌరవాన్ని ఉంచుటమో, తీసివేయటమో చేయాలని కోరుతున్నాను. మా జిల్లాలో రైతులు అమోనియా లేదు రామచంద్రో అని ఏడుస్తున్నారు. ఇది ఎంక్వయిరీ చేయమని కోరుతున్నాను. బంజరుభూముల విషయం ఉంది.

శ్రీ జె వెంగళరావు:—మేము స్పెషలు స్టాఫ్‌ను వేశాము. పంచి పెడుతున్నాము. మళ్ళీ మీ ఉపన్యాసం ఎందుకు?

శ్రీ వంకా సత్యనారాయణ:—మేము ఆందోళన చేయగా, దెబ్బలాడగా మీరు ఇచ్చారని చెబుతాము. అధ్యక్షా, మీ ప్రక్క ఉన్నటువంటి మార్షల్ అప్లికేషన్ పెట్టుకొని 15 ఏండ్లు అయింది. అదేమి అయిందో దిక్కు దివాణం లేదు. అతడు మిలటరీ సర్వీసు చేసి వచ్చాడు.

శ్రీ జె. వెంగళరావు:—మళ్ళీ హౌసులో మార్షల్ సానుభూతిఎందుకు? ఇచ్చినవాడిపైన సానుభూతిలేదు. చెప్పినవాడిపైన సానుభూతి ఉంది.

శ్రీ వంకా సత్యనారాయణ:—లంచగొండి విధానం పోవటానికి కొన్ని చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకొన్నట్లుగా జనం నమ్మాలి. ప్రభుత్వము కావు చేయవలసింది. అధికారులమీదనే కాకుండా, అనధికారులమీద కూడా

చర్యలు తీసుకొనటానికి చట్టం తీసుకురావాలి. మన ఆస్తుల వివరాలు అసెంబ్లీలో పెట్టాలి. నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలవలలో 50 కోట్లు దుర్వినియోగం అయినది. పాపం ఎవరో చేసింది మీ మీద పడుతోంది.

(శ్రీ) జె. వెంగళరావు :—మా మీద ఎందుకు పడుతుంది? మాకు ఏమి సంబంధం? ఎవరు చేస్తే వారు అనుభవిస్తారు.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—మొత్తం అదంతా ఎక్స్‌పయిరీ చేయించటం కోసం ఇతర రాష్ట్రమునుండి జడ్జినిగాని, చీఫ్ ఇంజనీర్‌నుగాని తీసుకురండి. వారిచేత ఎంక్వయిరీ చేయించండి అప్పుడే మీరు ఖర్చు పెట్టే డబ్బు దుర్వినియోగ కాకుండా చక్ అవుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా. 1974-75 సంవత్సరమునకు సంబంధించినంతవరకు బడ్జెట్ గౌరవ సభముందు వుంచడంజరిగింది. అయితే బై ఎలక్షనుదృష్ట్యా వోటు ఆన్ అకౌంటు నాలుగునెలలకు ప్రవేశ పెట్టినందుకు గౌరవ సభ్యులు కొంతమంది విమర్శించారు, ఇది యిదివరకుఉండే ఆచారమే. దానిననుసరించే నాలుగునెలలకు వోట్ ఆన్ అకౌంటు పెట్టాము. చాలమంది గౌరవ సభ్యులు దానిలో పాల్గొనడానికి వెడుతున్నారుకనుక ఆ సౌకర్యానికి చేయడం జరిగింది గాని లేకపోతే సంవత్సరానికి తగిన బడ్జెటు ప్రవేశపెట్టడం జరిగేది. ఈ సందర్భంలో చాలమంది గౌరవ సభ్యులు తమసూచనలు యిచ్చారు. ముఖ్యంగా సివిల్ సప్లయిస్, ఫెర్టిలైజర్స్, ప్రయిస్ రైజస్, అన్‌ఎంప్లాయిమెంట్, ఈ నాలుగైదు అయిటమ్సు ఇంకా కరప్షను మొదలగు విషయాలు చెప్పినారు. మిగతావి చెప్పలేదనికాదు. ముఖ్యంగా హైలైట్‌చేసి ఈ 7, 8 పాయింట్స్ పైననే పెచ్చుగాచెప్పినారు, ప్రతిపక్షంలో ఉండేవారు న్యాయమేచేసినారు. వారు విమర్శించారు. వారు విమర్శించినదానిలో న్యాయంలేదని అనడంలేదు. బడ్జెటు గౌరవ సభముందు ఉంచినప్పుడు ప్రతిపక్షంవారు విమర్శించినా, స్వపక్షంవారు సమర్థించినా ఆపక్షానికి ఈపక్షానికి సంబంధించనివారు పత్రికలవారు వున్నారు. వారందరు, ఎన్ని పత్రికలు ఉన్నాయో అన్ని పత్రికలవారు ఎడిటోరియల్స్ వ్రాసినారు. గౌరవ సభ్యులు చదువుకొనవలసిందని కోరుతున్నాను. "యింటరప్షన్" పత్రికలు మావికావు. సహజంగా తమ అభిప్రాయం ప్రకటించారు. బడ్జెటు విమర్శించారు. బాగానే ఉన్నాయని చూచాయగా చెప్పినటువంటివి ఉన్నాయి. ఈరాష్ట్రంలోని పత్రికలేకాదు, యితర రాష్ట్రాలలో "యింటరప్షన్" ఏమైనా అభ్యంతరాలు ఉంటే చివరలో చెప్పినట్లయితే సమాధానం చెపుతాను. బడ్జెట్‌లోఉండే విషయాలను నిష్పక్షపాతంగా పత్రికలవారు, ఈపార్టీ ఆపార్టీ అనికాకుండా మంచి చెడు విమర్శించి చెప్పినారని గౌరవసభ్యులందరు స్వీకరిస్తే బాగాఉంటుందని మనవిచేస్తున్నాను. 6.00 p. m.

ముఖ్యంగా డెఫిసిటు ఫైనాన్సింగ్ విషయంచెప్పారు. డెఫిసిటు ఫైనాన్సింగ్ ఎందుకు వస్తుందనేది అర్థంచేసుకోవలసి యుంటుంది. డెఫిసిటు ఉంటే డెఫిసిట్ ఫైనాన్సింగ్ ఉంటుంది, డెఫిసిటు ఎందుకు వస్తుందని అడగవచ్చు.

దానికి కారణాలుకూడ చూడవలసి యుంటుంది. 1973-74 సంవత్సరంలో మనకు అనుకూల వాతావరణం లేదనే విషయం జ్ఞాపకం చేసుకోవలసియుంటుంది. ప్రకృతి అనుకూలంగా లేకపోవడం, పంటలు దెబ్బతినడం, వరుసగా మూడు సంవత్సరాలు కరువు రావడం నాలుగవ ప్లాన్ చివరలో చాలవరకు ఉత్పత్తిలో దెబ్బతిన్నదనే విషయం గ్రహించవలసి ఉంటుంది. యాబ్నార్మలిటీస్ వచ్చినాయి. దానిననుసరించి ప్రభుత్వ యంత్రాంగం కూడ సక్రమంగా పని చేయలేకపోవడం వీటన్నిటి ననుసరించి క్రొత్త పన్నులు నాలుగవ ప్రణాళికలో వేసుకోలేకపోవడం, మన రిసోర్సెస్ పెంచుకోడానికి అవకాశం లేకపోవడం. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు నాలుగవ ప్రణాళికలో ఏవిధంగా ముందుకు కొనసాగగలిగినామా లేదా అనేది చూడాలి. మన పరిధిలోఉన్న వాస్తవ విషయాలు వగలివేసి మాట్లాడం జరుగుతున్నది. ఫైస్‌రైజ్ పెరిగిపోతున్నదనేది వాస్తవం అని నేను అంగీకరిస్తున్నాను. దీనికి కేవలం రాష్ట్రప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉన్నదా ఇంకెవరైనా బాధ్యత వహించవలసిన అవసరం ఉంటుందా అనే విషయం నిష్పక్షపాతంగా గౌరవసభ్యులు ఆలోచన చేయాలి. పూర్తిగా మనం ఒక నిర్ణయం తీసుకోడానికి అవకాశం లేదనేది గౌరవ సభ్యులకు తెలుసు. కేంద్ర ప్రభుత్వం పైన కూడ కొంతవరకు ఆధారపడవలసిన అవసరం ఉంటుంది. అక్కడ తీసుకొనే నిర్ణయాలు, అక్కడ సెంట్రల్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. దాని యొక్క పరిణామాలు రాష్ట్రప్రభుత్వాలపైన పడుతున్నాయి. దానిననుసరించే డెఫిసిట్ ఫైనాన్సింగ్. డెఫిసిట్ బడ్జెట్. దాని పరిణామాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పడుతూ ఉంటాయనేది గ్రహించవలసిన అవసరం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఏదైతే బడ్జెట్ ప్రవేశపెట్టినదో దాని యొక్క ప్రభావం రాష్ట్రాలపైన ఆ విధంగా పడుతూయున్నది. ధరలను కంట్రోల్ చేయాలని రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే యున్నది. చేయడం లేదని కాదు. తమకు ఎంతవరకు అయితే అధికారం యున్నదో ఆ పరిధిలో అదుపులో పెట్టాలని ప్రయత్నం చేయడంలో జాప్యం చేయడంలేదని చెపుతున్నాను. ఇతర రాష్ట్రాల యొక్క ప్రభావం, అంతర్జాతీయంగా ఉండే మూనెలు వాటి యొక్క ప్రభావం దేశం మొత్తం పైన పడుతున్నప్పుడు దాని ప్రభావం రాష్ట్రాలపైన పడడం సహజం. కాబట్టి పడుతున్నది. మనకు ఎంతవరకు శక్తి యున్నదో, అధికారం యున్నదో దానిననుసరించి అదుపులో పెట్టడానికి ప్రయత్నం చేస్తుందని బడ్జెట్ మనవి చేశాను. పంటలు, ఆహారధాన్యాలు యితర ఎసెన్షియల్ కమోడిటీస్ వీటిని సక్రమంగా పండించడానికి ప్రయత్నం చేసినప్పుడు దానియొక్క ప్రభావం మిగతా కమోడిటీస్ మీద ఉంటుంది. కనుక వాటిని అదుపులో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నది. మొత్తం భారతదేశంలో పోల్చిచూస్తే—అన్ని రాష్ట్రాలకంటె మన రాష్ట్రం ప్రొక్యూర్‌మెంట్ మిల్ లెవిగాని, ప్రొడ్యూసర్స్ లెవిగాని బాగా చేసినది. బఫర్ స్టాక్స్ చేసి ఫెయిర్ ప్రైస్ షాప్స్, సూపర్ బజార్స్ వీటిద్వారా కొనుగోలు శక్తి తక్కువ

ఉన్న వారికి అందించడం జరిగింది. ఇంకా చేయవలసిన అవసరం ఉంటుంది. రాబోయే కాలంలో లీన్ మన్స్‌లో పెట్టడానికి ప్రయత్నం చేస్తుందని చెపుతున్నాను. ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేయదలచుకొన్నాను. మన రాష్ట్రం నుంచి యితర రాష్ట్రాలనుంచి కూడ కేంద్రానికి ఎప్పటికప్పుడు మేము మనవి చేసుకుంటూనే ఉన్నాము. మీరు ఏదైనా నిర్ణయం తీసుకొన్నప్పుడు రాష్ట్రాలను సంప్రదించి నిర్ణయం తీసుకుంటే బాగా ఉంటుంది. ఈ సాంప్రదాయాన్ని పాటించమని కేంద్రప్రభుత్వానికి ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు ప్రాసి పంపించారు. కేంద్రప్రభుత్వంవారు కొన్ని నిర్ణయాలు ఆ విధంగా తీసుకొన్నప్పుడు దాని ప్రభావం రాష్ట్రప్రభుత్వంమీద పడుతుంది. కోర్స్ గ్రెయిన్స్ పైన కంట్రోల్ తీసివేశారు. రాష్ట్రప్రభుత్వంతో చర్చించలేదు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళినప్పుడు ఆ మంత్రిగారితో చెప్పివచ్చారు. ఇది రాష్ట్రాలను కన్‌సల్ట్ చేస్తే బాగా ఉంటుంది. ధరలు పెరిగిపోవడానికి అవకాశం యిస్తున్నారు. ఇది మంచిదికాదని రాష్ట్రంయొక్క అభిప్రాయాన్ని స్పష్టంగా కేంద్రానికి తెలియ పరచడం జరిగింది. గవర్నమెంటు ఉద్యోగులకు పైసీస్ యింక్రీజ్ అయినప్పుడు రాష్ట్రాలను సంప్రదించకుండా కేంద్రప్రభుత్వంవారు డి. ఎ. పెంచడం జరుగుతున్నది. హెచ్. ఆర్. ఎ., సి సి. ఎ. రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా మూడు నెలలకు, నాలుగు నెలలకు నిర్ణయం తీసుకోవడంవల్ల దానియొక్క ప్రభావం రాష్ట్రంమీద పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపైన ఈ రాష్ట్రం యొక్క ప్రజలు ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. ఏదైనా నిర్ణయం తీసుకొన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రతిస్తే బాగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వానికి తెలియ చేయడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలకు, రాష్ట్రాలకి కేంద్రం పైన ప్రభావం పడకుండా ఉండడానికి పర్మనెంట్ మెషినరి ఎవాల్వ్ చేసినట్లయితే యిటువంటి విషయాలన్నిటిని దూరం చేసుకోడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్ళినప్పుడు దీనికి శాశ్వతంగా ఒక మిషినరి ఎవాల్వ్ చేయడానికి ప్రయత్నిస్తామని సెలవిచ్చారు. దీనిని వారు పర్‌స్యూ చేస్తారని నేను గౌరవ సభ్యులకు తమద్వారా మనవిచేస్తున్నాను. 6.10 p. m.

ముఖ్యంగా, గౌరవ సభ్యులకు మనవిచేసేదేమంటే—ఇదివరకు జరిగిన ఖర్చును, ఆదాయాన్ని దృష్టిలో వుంచుకున్నప్పుడు, ఇది వరకు దానియొక్క ప్రభావాన్ని అనుసరించే యిప్పుడు యీ బడ్జెటు తయారుచేయడం జరిగింది. దానిని వదిలేసి తయారుచేయడానికి వీలులేదు. అందువలన, వున్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ సరిగా తయారుచేశారా, లేదా అనేది ప్రధానంగా గౌరవ సభ్యులు ఆలోచించాలి. ఇదివరకు జరిగినదానిని వదిలేసి, డెఫిసిట్ ఫినాన్సింగ్ ఎందుకువచ్చింది ? అని ప్రశ్నవేస్తే దానికి సమాధానం చెప్పడం కష్టమనేది గౌరవసభ్యులు గమనించాలి.

ఇదిగాక, ఇంక అసెంప్లాయ్‌మెంట్ విషయముంది. పైసీస్ రేట్ విషయం నేను మనవిచేశాను. ఎట్లా దానిని అదుపులోకి తీసుకురావడానికి

ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదో మనవి జేశాను. చౌక దుకాణాలు పెట్టడంద్వారా గాని, ఎవరయితే రూల్సును ధిక్కరించి చేస్తున్నారో, అడల్టరేషన్ యితర్రా వాటికి సంబంధించి కూడా వారిని యం. ఐ యస్. ఎ క్రింద అరెస్టుచేసి, వారిపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుటుందని మనవి జేస్తున్నాను.

అనెంప్లాయ్‌మెంట్ విషయంలో, జాబ్ అవర్సునిటీస్ క్రియేట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచనలేకుండా ప్రయత్నం చేస్తున్నది. ఎక్కువగా ఇండస్ట్రీస్ ఏర్పాటుచేయాలి. అగ్రికల్చరల్ ప్రొడక్షన్ చూసినప్పుడు — యీ సంవత్సరం కొంత బాగానేవుంది. వచ్చే సంవత్సరం-నూతన సంవత్సరం, ఆనందనామ సంవత్సరం ప్రారంభమైంది; ఆనందనామ సంవత్సరం ఆనందంగానే ముగుస్తుందని మనం ఆశించవచ్చును. వచ్చే సంవత్సంకూడా వర్షాలు బాగానే పడతాయని.పంటలుబాగా పండుతాయని ఆశించుదాము. పారిశ్రామికంగా కూడా, మనం ఆ విధంగా ముందుకు వెళ్లడానికి అవకాశం వుంటుందని మనవి జేస్తున్నాను.

ఈమధ్య కొన్ని పోస్టు ఫిలప్ చేయలేదని గౌరవ సభ్యులు చెప్పారు ఆ బాన్ తీసివేయడం జరిగింది. ఈ వెలలో ఖర్చు అయ్యేది, నూతన సంవత్సరంలో ఖర్చు అయినట్లు అవుతుంది కాబట్టి; ఫిలప్ చేయనిచోట్ల ఫిలప్ చేయమని చెప్పడం జరిగింది. దానినమసరించి, అక్కడక్కడ ఎంప్లాయ్‌మెంటులో వచ్చే చిక్కులు దూరంఅవుతాయి. అనెంప్లాయ్‌మెంట్ విషయంలో, జాబ్ ఆపర్చునిటీస్ క్రియేట్ చేయడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. సింగరేణి కాలరీస్ డెవలప్ చేసినప్పుడు 80 వేల చిల్లర ఉద్యోగావకాశాలు వస్తాయి. విశాఖ స్టీల్ ప్లాంట్, ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ-కాకినాడవద్ద-మొదలైనటువంటి పెద్దఇండస్ట్రీస్ వచ్చినప్పుడు జాబ్ అవర్సునిటీస్ పెచ్చుగా రావడానికి అవకాశం వుంటుంది. ఎడ్యుకేటెడ్ అనెంప్లాయ్డ్‌కు సంబంధించి సెల్ఫ్-ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్సు పెట్టాలని, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుంచి తగు సహాయం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ఈమధ్యనే ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించి ఒక సమావేశం జరిగిందనే విషయం గౌరవ సభ్యులకు తెలుసు, కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి ఫైనాన్స్ డిపార్టుమెంటులో ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటుచేసినట్టయితే, ఆలిండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, కమర్షియల్ బాంక్స్, సెంట్రల్ గవర్నమెంటు కార్యక్రమాలు, స్టేట్ గవర్నమెంటు కార్యక్రమాలు వీటన్నింటినీ సమన్వయపరచడానికి ఆ సెల్ ఉపకరిస్తుంది. దానినమసరించి, యింకా పెచ్చుగా ఆర్థికవనరులు కేంద్రంనుంచి సేకరించడానికి అవకాశం కలుగుతుందని నేమ యీ సందర్భంలో మనవి జేస్తున్నాను.

ఇంక, రీజినల్ ఇంబాలెన్సెస్ తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనేవున్నది. దానినమసరించే ప్లానింగ్ బోర్డు, ప్లానింగ్ సబ్‌కమిటీస్ వీటన్నింటినీ ఏర్పాటుచేయడం జరిగింది. త్వరలో వీటి ఫంక్షనింగు ప్రారంభమవుతుందని మనవి జేస్తున్నాను. ప్రధానమంత్రిగారు 8వ తేదీన మన రాష్ట్రానికి వస్తున్నారు. 7వ తేదీన కూడా వారి కార్యక్రమాలు మన రాష్ట్రంలో నేవున్నాయి.

వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి—యీ ఆరు సూత్రాల పథకాన్ని అనుసరించి వారు ఒక పెద్ద మొత్తాన్ని యిక్కడ కేటాయిస్తారు. వారు ఆ విషయమై సెలవిస్తారని మనవి జేస్తున్నాను. దానికొరకు ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారని నేను ఈ సందర్భంలో మరొకసారి గౌరవసభ్యులకు మనవి జేస్తున్నాను. అదేవిధంగా చిన్న చిన్న ఫార్మర్స్—మార్జినల్ ఫార్మర్స్ గురించి, వేరే కార్యక్రమాలు, కేంద్ర సహాయంతో కొన్ని జిల్లాలలో తీసుకోవడం జరిగింది డ్రాట్ ప్రోన్డు ఏరియాస్‌కు సంబంధించిన కార్యక్రమం మన రాష్ట్రంలో అమల్లోవుంది. వచ్చే సంవత్సరంకూడా యిది తీసుకోవాలనివుంది. ఇదివరకు కొంత ఆపు జేయాలని వున్నప్పటికి, స్మాల్ ఫార్మర్స్, మార్జినల్ ఫార్మర్స్‌కు సంబంధించిన కార్యక్రమం నాలుగైదు జిల్లాలలో జరుగుతున్నది, దానిని హెచ్చుగా చేయడానికి అవకాశం వుంటుందని ఈ సందర్భంలో నేను గౌరవసభ్యులకు మనవి జేస్తున్నాను. ఇదిగాక, యింకా చిన్న చిన్న స్కీమ్సు త్వరితముగా చేసేవికూడా తీసుకోవాలని ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నది. పెద్ద పెద్ద స్పిల్లోవర్ వర్క్స—వాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు, నిజాంసాగర్, వంశధార ప్రాజెక్టులు వీటి క్రింద వున్న స్పిల్లోవర్ వర్క్సు యీ ప్రణాళికలోనే తీసుకుని పూర్తి చేయాలని, ప్రత్యేకంగా కేటాయింపులు యీ సంవత్సరం జేయడం జరిగింది. రాబోయే సంవత్సరాలలోకూడా యిదేవిధంగా కేటాయింపులు ఉరుగుతాయని మనవి చేస్తున్నాను. అయిదవ ప్రణాళికలో యీ కార్యక్రమాలు మనం పూర్తిచేసుకున్నప్పుడు మిగతా కార్యక్రమాలుకూడా తీసుకోవడానికి వీలవుతుంది. మీడియం ఇరిగేషన్ క్రింద ముఖ్యంగా వున్న స్పిల్లోవర్ వర్క్సుగురించికూడా కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమాలుకూడా త్వరగా చేయడానికి వీలవుతుంది. ఆరవ ఫైనాన్స్ కమిషన్ నుంచి మన రాష్ట్రానికి రావలసిన సహాకారాన్నిగురించికూడా నేను మనవి జేశాను. దానినిబట్టి మనం యివ్వవలసిన అప్పులక్రింద, స్టాగర్ చేసిసందుకు కొన్ని కార్యక్రమాలు చేసుకొనడానికి హెచ్చుగా అవకాశం దొరికింది. ఆప్రకారంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనవి జేస్తున్నాను. ఇవేకాక, మెయిన్ టెనెన్స్‌కు సంబంధించి, యిదివరకు ఎకరం ఒకటింటికి మూడు రూ. లు వున్నదానిని ఆరు రూ. లు చేయడానికి కేటాయించడం జరిగింది. రోడ్సు, బిల్డింగ్సు, ఆస్పత్రులు, మందులు మొదలగువాటికి సంబంధించికూడా అదేవిధంగా చేయడం జరిగింది. మొత్తం రాష్ట్రంలోని యీ విషయాలనన్నింటినీ పునఃపరిశీలించడానికిగాను ఈమధ్యనే కలెక్టర్సు కాన్ఫరెన్స్‌లో అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. ఈ సంవత్సరం పంటలు కొంత బాగానే పండినవి. దానినిబట్టి, బకాయిలను ప్రభుత్వం చాలావరకు వసూలుచేయడానికి ప్రయత్నం చేసినది. ఇంకా చేయవలసిన అవసరం వుంటుంది. చిన్నరైతులపై వత్తిడి చేయగూడదని కలెక్టర్సుకు చెప్పడం జరిగింది. మిగతాచోట్ల—విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ఎక్కడ యిబ్బందివుంటే అక్కడ, చిన్నరైతులపై వత్తిడి తీసుకువచ్చి, నిర్బంధంగా వసూలు చేయగూడదని ఆయా జిల్లాలకు వెళ్ళినప్పుడు వారికి చెప్పడం జరిగింది. కరువు కాటకాలు వచ్చినప్పుడు ఆదుకొనడానికిగాను నాలుగుకోట్లు కేటాయించారు. ఎటువంటి కరువు కాటకాలు రాకూడదని మనం ఆకాంక్షిస్తున్నాం. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఎక్కడైనా వచ్చినప్పుడు, ఇది చాలదని, దీనిని పునఃపరిశీలించవలసినదిగా

కొరడం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. ఈ నాలుగు కోట్లు సంవత్సరానికి సరిపోవని, ఫ్లడ్సుగాని ఫామిన్‌గాని వచ్చినప్పుడు యీ ఆటాయింపులు సరిపోవని మనకందరికి తెలుసు. దీనికొరకు మనం మొదటనే చెప్పి పోయినట్లుగా, అటువంటి సందర్భం వచ్చినప్పుడు కేంద్రం దీనిని పునఃపరిశీలన చేయవలసివుంటుందని మనం చెప్పడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఫెర్టిలైజర్స్‌గురించి గౌరవసభ్యులు చాలామంది చెప్పారు. ఈ విషయమై కూడా ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వానికి యిదివరలో వెళ్ళినప్పుడు మాట్లాడి వచ్చారు ఈమధ్యనే నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ మీటింగులోకూడ చెప్పాగు. పరిశ్రమ, హై యార్డింగు వెరైటీస్‌ను దృష్టిలో వుంచుకుని కేటాయింపులు జరగవలసి వుంటుంది. ఆ విధంగా జరగడంలేదు. ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగింది అని కేంద్రప్రభుత్వానికి చెప్పడం జరిగింది.

6-20 p.m.

రాబోవుకాలంలో దీనిని సవరిస్తామని చెప్పాగు. ఇనప్పటికి పూర్తిగా మన అవసరాల మేరకు రాదనే విషయం మనందరకూ తెలిసిన విషయమే. దేశంలో ఎరువుల ఉత్పత్తిననుసరించి కేటాయింపులు సరిపడా రాని సందర్భంలో ఏమి చేయాలనే దానిని గురించి మనం దీర్ఘంగా ఆలోచన చసుకొని ఒక పథకం తయారుచేసుకోవలసిన అవసరమున్నది. మిక్సిల్ మెన్యూర్స్‌ను ప్రోత్సాహించి యంగా పచ్చి ఎరువులు, కంపోస్టు ఎరువులు తయారు చేసుకోడానికి ప్రయత్నం చేయవలసి వుంటుంది కేవలం ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్ మాత్రమే కాకుండా ఇండిజినస్ ఫెర్టిలైజర్స్‌మీద కూడా కొంత ఆధారపడవలసి వుంటుంది. మనకు వచ్చిన కోటా కూడా సక్రమంగా పంపిణీ కాలేదని గౌరవ సభ్యులు చెప్పారు. తాలూకా స్థాయిలో ఎరువుల పంపకానికి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్యనే దీనికి సంబంధించిన ఉత్తరువు కూడా వెళ్ళింది. దానిని సవరించవలసిన అవసరం ఉంటుందని నేను వ్యక్తిగతంగా భావించాను—అందులోవున్న గాప్స్‌ను ఫిలప్ చేయడానికి ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎరువుల బ్లాకు మార్కెట్టులో అమ్ముకుండా చూచుకోవలసిన అవసరం వుంటుంది—దానికి యీ కమిటీలు సక్రమంగా పని చేస్తాయని మనవి చేస్తున్నాను.

స్టేటు సబ్జక్ట్సుకు సంబంధించినంతవరకు కేంద్రంవారు ఎక్కువగా కేంద్రానికే కేటాయింపులు చేసుకోవడం న్యాయంగా కనబడటంలేదు. వ్యవసాయం, ఇరిగేషను ఇటువంటివాటన్నిటికీ కొంత కార్యక్రమం మనం జరుపుకోడానికి హెచ్చుఅవకాశం యిచ్చినట్లయితే ఇంకా ఎక్కువ బ్రోడక్షనుకు ప్లాను ఫార్ములేషన్సుకు, ఎగ్జిక్యూషనుకు అవకాశం వుంటుంది. ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్లానింగు కమిషనుతోగానీ, ఎన్.డి.సి.లో గానీ యీ విషయం చెప్పవలసిన అవసరంహెచ్చుగా ఉన్నది. కానీ యీ సందర్భంలోనే నేను కేంద్రానికున్న యిబ్బందులు—ఆల్ ఇండియా పర్‌స్పెక్టివ్‌కూడా మనం మరచిపోకూడదని మనవి చేస్తున్నాము. కేంద్రానికి సంబంధించేది అంటే అది మనందరికీ సంబంధించినదన్నమాట. కేంద్రం కూడా డిఫిసిట్ ఫినాన్సింగ్‌లోకి ఎందుకు వెళ్ళిందో మనం గ్రహించుకోవలసిన అవసరమున్నది. దానికి కారణాలు లేకపోలేదు. మనకు డిసైన్సు ఆవశ్యకాలు

హెచ్చుగా ఉన్నాయి. స్వతంత్ర్యం వచ్చినతరువాత ఎన్ని యుద్ధాలువచ్చాయి, ఎంత ప్రిపరేషను చేయవలసి వచ్చింది, ఎంత ఖర్చుఅయింది, కేంద్రం ఎంత యిబ్బందులకు లోనైనది గుర్తిస్తే మన దేశావసరాలను కూడా మనం మరచిపోకూడదు. ఈ సందర్భంలో మనం బంగ్లాదేశ్ విషయం మరచిపోకూడదు. దానివల్ల మన దేశం మొత్తంపైన చాలా పెద్ద ప్రభావం పడింది. మనలో తప్పులుంటే సవరించుకోవచ్చుకానీ దేశానికి సంబంధించిన విషయంలో మనందరంకూడా భారం మోయవలసి వుంటుందని మనవిచేస్తున్నాను. పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌లో అక్కడక్కడున్న లీకేజస్, లోటుపాట్లు, నష్టాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకాని, కేంద్రంగానీ సరిచేసుకోవలసివుంటుందని మనవి చేస్తున్నాను. సిక్ మిల్స్ అన్నిటినీకూడా కేంద్ర ప్రభుత్వం తీసుకొని వాటిని రివైవ్ చేయవలసిన పరిస్థితి కలిగింది. వీటన్నిటి ప్రభావం దేశం మొత్తం పైన—రాష్ట్రాలలోనూ పడుతూనే ఉన్నది. పబ్లిక్ సెక్టారు అండర్ టేకింగ్సులో వచ్చే నష్టాలు, సిక్ మిల్స్ తీసుకున్న తరువాత వెట్టిన మొత్తయిన్ వెస్టుమెంటులు నాన్‌ప్లాను ఎక్స్‌పెండిచరులో ఎక్కువగా ఖర్చు కావడం—వీటన్నిటి ప్రభావం కూడా డెఫిసిట్ బడ్జటు మీద పడుతుందని మనం గ్రహించవలసి వుంటుంది. ధరలను అదుపులో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలూ ప్రయత్నం చేసినప్పటికికూడా నేను చెప్పిన పరిస్థితుల ప్రభావం పరోక్షంగా మనపైనకూడా పడుతున్నదని మనవి చేస్తున్నాను. మనం లోకల్ బాడీస్ విషయం కూడా ఆలోచించవలసియున్నది. వాటిని మనం పటిష్టం చేసుకోవలసిన అవసరమున్నది. లోకల్ బాడీలు తమ ఆర్థిక వనరులను ఎక్కువ చేసుకోడానికి ప్రయత్నం చేయడం లేదు. అది కేవలం స్వెండింగ్స్ ఏజన్సీస్ వలెనే పనిచేస్తున్నాయి కానీ ఆర్థిక వనరులను కూడా అభివృద్ధి చేసుకోవడానికి ప్రయత్న చేసుకోవలసిన అవసరం ఉంటుంది. స్థానిక సంస్థలు తమ కాళ్లపై తాము నిలబడడానికి ప్రయత్నం చేసుకోవాలి. అప్పుడు ప్రభుత్వం నుండి కూడా గ్రాంట్సు తీసుకోడానికి అవకాశం ఉంటుంది. వీకర్ సెక్షన్సుకు సంబంధించి వంతవరకూ కార్పొరేషన్సు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మత్స్య పరిశ్రమకు సంబంధించిన కార్పొరేషను, డెయిరీ డెవలప్ మెంటు కార్పొరేషనూ—ఇటువంటి వాటిలో వెచ్చుగా అవకాశాలు కలిగించడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. లెదర్ కార్పొరేషన్ ఏర్పాటుకూడా జరిగింది. ప్రత్యేకంగా ఒక కోటి రూపాయలు ఏర్పాటుచేసి యీ కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ప్రయత్నం చేస్తోంది. ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ కిి యేట్ చేయడానికి ఎ.పి.ఐ.డి.సి., ఎ.పి.ఎస్.ఐ.డి.సి., ఎ.పి. స్టేట్ ఫినాన్స్ కార్పొరేషను ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. సిమెంటు ఫ్యాక్టరీలు, ఫర్టిలైజరు ఫ్యాక్టరీ, సింగరేణి డెవలప్ మెంటు కార్పొరేషను—ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ ఎక్కువగా వున్నవాటిని తేవడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ప్రయత్నం చేస్తోంది. కొత్తగూడెం, దిగువసీలేరు, విజయవాడ థర్మల్ స్కీము ఉన్నాయి. దీనికి ప్రధానమంత్రి రేపు త్వరలో ప్రారంభం చేయబోతున్నారు, తొందరలో ఈ కార్యక్రమాలు అమలులో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. శ్రీశైలం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని ఉన్నది, నూతన సంవత్సరం

ఆరంభమైంది కనుక తెలుగుకు ప్రాధాన్యతయిచ్చి తాలూకా స్థాయిలో తెలుగునే అధికార భాషగా ఉపయోగించడానికి ఏర్పాటు చేసి ప్రత్యేకంగా కేటాయింపు చేశారు. ప్రథమంలో తాలూకా స్థాయిలో కొంత యిబ్బంది కలిగితే అధికారులకు కలగవచ్చు కానీ ప్రజలకు మాత్రం ఏమీ యిబ్బంది ఉండదు. ఒకేసారి తెలుగులో అనేటప్పటికి అధికారులకు కొంత యిబ్బంది అవుతుంది. కానీ నేను అధికారులకు ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఈ మాదిరి పరిస్థితులలో వారు తొందరగా తెలుగును అభ్యసించి అమలులో పెట్టడానికి ప్రయత్నం చేయాలనీ, అప్పుడే వారు ప్రజలకు హెచ్చుగా ఉపయోగపడడానికి అవకాశం ఉంటుందనీ చెబుతున్నాను. ఇప్పుడు అఖిలభారత తెలుగు సాంస్కృతిక వారోత్సవాలు యిక్కడ జరుగుతున్నాయి. గౌరవ సభ్యులంతా యీ వారోత్సవాలలో పాల్గొని తెలుగు ప్రాముఖ్యతను గుర్తించి తెలుగును తాలూకా స్థాయిలోనే కాకుండా పైవరకూ కూడా అభివృద్ధి చేసుకోవలసి యున్నది. తెలుగు టైపు రైటర్సు, లిటరేచరు సహకమంగా రూపొందించినప్పుడు యీ భాషను అభివృద్ధి చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఆరు సూత్రాల పథకాన్ననుసరించి మన రాష్ట్రంలో సెంట్రల్ యూనివర్శిటీ పెట్టడం జరుగుతున్నది. దానికి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. స్థల నేకరణ విషయమై నిర్ణయం జరగబోతున్నది. రాబోయే సంవత్సరంలో సెంట్రల్ యూనివర్శిటీ పెట్టడానికి ప్రయత్నం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

6—30 p.m. ఒక విషయం మాత్రం ఇందులో చేర్చలేదు. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు వరంగల్లు వెళ్ళినప్పుడు అక్కడ మంచినీళ్లకు కటకటగా ఉందని వారికి చెప్పారు. దానిని ఈ బజ్జెటులో చేర్చడానికి ప్రయత్నం చేయడం జరిగింది. కాని ఈలోగా ఇదంతా సిద్ధమైనందువల్ల ప్రత్యేకంగా చూపించలేదు. రాబోవు సంవత్సరానికి 1974-75లోనే లోయర్ మానేరు డాంనుంచి నీటి పథకం అమలు చేయడానికి కేటాయింపులు ఈ సంవత్సరం జరుగుతాయని మనవి చేస్తున్నాను. ఆరు సూత్రాల పథకం క్రింద కానివ్వండి, తెలంగాణా సర్ ప్లస్ లం నుంచి కానివ్వండి, లోయరు మానేరు డాంకు కేటాయించి వరంగల్లుకు మంచినీరు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. మెడ్యూల్డు తరగతులకు ఏర్పాటు చేసిన మాదిరిగానే వెనుకబడిన తరగతుల వారికి కూడా ఒక ఫైనాన్సియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లయితే దానికి కొంత ప్రత్యేకించి కేటాయింపులు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ సందర్భంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను. హరిజనుల ఇండ్ల స్థలాలకు సంబంధించి కూడా ప్రత్యేకంగా కేటాయింపులు చేయడం జరిగింది. దీనిని ఒక క్రాష్ ప్రోగ్రాంగా తీసుకుని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం జరుగుతోందని మనవి చేస్తున్నాను. పట్టణాల అభివృద్ధికి సంబంధించి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు గురించి బిల్లు శాసన సభ సంయుక్త పరిశీలక సంఘం పరిశీలన చేస్తున్నది. తొందరలోనే అది చట్టమై మన నగరాల అభివృద్ధికి కార్యక్రమం తీసుకోడానికి వీలవుతుంది. డైరీనేజీ స్కీములు తీసుకోడానికి వీలుంటుంది. గ్రామాలలో మంచినీటి సౌకర్యం చేసే చోట ఆ కార్యక్రమాలు చేయడం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

పంచాయతీరాజ్‌కు సంబంధించిన రిగ్గులు సక్రమంగా పనిచేస్తున్నాయి. కరువు కాటకాలు ఉండే జిల్లాలలో శ్రీకాకుళం, విశాఖపట్టణం, సర్కారుజిల్లాలలోను మెట్ట తాలూకాలు తెలంగాణా ప్రాంతంలోని మంచినీటి కొరత ప్రాంతాలు—వీటికై ప్రత్యేక కేటాయింపులు చేసి ఎక్కువగా రిగ్గులు పంపడం జరిగిందని మనవి చేస్తున్నాను. బంజరు భూముల పంపకం గురించి గౌరవసభ్యులు చాలామంది మాట్లాడారు. ఇదివరకే దీని విషయమై చెప్పడం జరిగింది. ఇందులకు ప్రత్యేకంగా సిబ్బంది మంజూరు చేయడం జరిగింది. ఏ ఏ జిల్లాలలో వెంచ్చుగా పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుందో అక్కడ ప్రత్యేకంగా కేటాయింపు తీసుకుని కార్యక్రమం తొందరగా పూర్తి చేయడానికి ప్రయత్నం జరుగుతోందని మనవిచేస్తున్నాను. బడ్జెటులో తీసుకురావలసిన మార్పులు, రిఫారమ్స్ విషయం మనవి చేశాను. వాటివల్ల కొన్ని సౌకర్యాలు కలుగడానికి అవకాశం ఉందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయాలపై వివరంగా చెప్పాను. చాలా వరకు చెప్పాను. ప్రత్యేకంగా సభ్యులు తమతమ జిల్లాలు, నియోజనకవర్గాలు గురించి చెప్పిన విషయాలున్నాయి. వాటిగురించి కూడా నోట్స్ తెప్పించాను. కాని వాటిని పూర్తిగా ఇక్కడ చెప్పాలంటే చాలా వ్యవధి కావాలి. కొన్ని చెప్పి కొన్ని చెప్పకపోతే వేరేవిధంగా అనుకునే అవకాశం ఉంది. కనుక కట్ మోషన్స్ ఇచ్చిన అన్ని సందర్భాలలోను సమాధానాలు తెప్పించాను. వాటిని ఆయా గౌరవ సభ్యులకు వ్రాసి పంపడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. దానిని అనుసరించే ఫాలో అప్ కూడా ఉంటుంది. కనుక వాటన్నింటిపై సమాధానం చెప్పడం కాలాతీతం అవుతుంది. కనుక కౌన్సిల్‌లో కూడా సమాధానం చెప్పవలసి ఉంటుందేమో కనుక శ్రీకృష్ణ గారు మొదలు వంకా సత్యనారాయణ గారి వరకు మొత్తం 55 మందికి బ్రాడ్ పాయంట్స్ మీద సమాధానాలు చెప్పాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—చెబితే అందరికి సమాధానాలు ఇవ్వండి. లేకపోతే వాయిదా తీసుకోండి.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :—వాయిదా కాదు. మీకు వ్రాసి పంపుతాం అన్నాం. శ్రీరాములు గారు నిర్మాణాత్మకంగా చెప్పారు. సి. వి. కె. రావుగారు చెప్పినవి చాలా ఉన్నాయి. వాటిని మరచి పోలేదు. వాటిని ఇక్కడే సమాధానం చెప్పడానికి ఎట్లా సాధ్యమవుతుంది చెప్పండి. అవినీతి, నిరుద్యోగం, అధిక ధరలు ఇటువంటివి ఉన్నాయి. అన్ని విషయాలలోను ప్రయత్నం జరుగుతుంది. ఒవాసీ గారు చెప్పింది ఉర్దూలో వ్రాసుకున్నారు. వారికి ఉర్దూలోనే సమాధానం పంపుతాను. మిగతా విషయాలపై చర్య తీసుకోడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఖమ్మం, విశాఖపట్టణం, కడప, అనంతపురం జిల్లాలలో బంజరు భూములు పంపకం జరుగవలసి ఉంటుందని చెప్పారు. ఈ జిల్లాలకు ప్రత్యేకంగా సిబ్బంది నియమించడానికి ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నది. భూసంస్కరణలకు సంబధించి మనవిచేశాము. ప్రొసిజరల్ కార్యక్రమం జరుగుతోంది. తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని వ్రాసిపంపాము. ఆ విధంగా

చేర్చిన తరువాత మిగతా కార్యక్రమం ప్రారంభం కాగలదని మనవిచేస్తున్నాను. చాలా విషయాలు మనవిచేశారు. ఇప్పుడు అన్నింటికి సమాధానం చెప్పడం సాధ్యం కాదని మనవిచేస్తూ కట్ మోషన్స్ మాత్రం దయచేసి ఉపసంహరించుకుంటే సౌలభ్యంగా ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—డీప్ కట్స్ విషయంలోను గోదావరి బరాజ్ విషయంలోను క్రెస్ట్ గేట్స్ విషయంలోను స్పెసిఫిక్‌గా తప్పులుజరిగాయి. కెనాల్స్ డీప్ కట్స్ విషయంలో గత ఐదుసంవత్సరాలలోను 50 కోట్ల వరకు దుర్వినియోగమైనది. గతంలో జరిగిన వీటిపై ఇంక్వైరీ చేయించడానికి ఇతర రాష్ట్రాలనుంచి ఎవరినైనా ఇంజనీరును రప్పించి విచారణచేయించాలి. బాధ్యత నిర్ణయించడానికి కాని ఇకముందు జరుగకుండా ఉండడానికి కాని ఏ చర్య తీసుకుంటున్నారు? ఎ.సి.బి.విషయం మనవిచేసాను. చాలామంది ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లు దొరికారు. పెద్ద ఆఫీసర్లు పట్టుబడ్డారు. వారిపై ఇంతవరకు కేసులు లేవు. దీనిపై శాసనసభకు చెక్ ఉండాలని నేను సూచించాను.

శ్రీ కె. రంగదాసు :—శ్రీశైలం ప్రాజెక్టుక్రింద దాదాపు 92 గ్రామాలు మునిగిపోయే విషయం నేను చెప్పాను. అది చాలా ముఖ్యమైన సమస్య. మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వలేదు. పత్రికలు బడ్జెటుగురించి నిష్పక్షపాతంగా వ్రాసారని సంతోషపడ్డారు. పత్రికలు ప్రభుత్వ విధానాలగురించి అక్షరాలగురించి చాలా తీవ్రంగా విమర్శించిన ఘటనలున్నాయి. బడ్జెటుగురించి లక్ష్యంగా తీసుకున్నప్పుడే వీటినిగురించికూడా లక్ష్యంగా తీసుకుంటారా ?

శ్రీ ఎ. శ్రీరాములు :—ఆర్థికమంత్రిగారు కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా సమర్థిస్తున్నారు. దాదాపు 10 వేల కోట్ల బ్లాక్‌మనీగురించి కేంద్రప్రభుత్వం ఏమి చేస్తున్నది? నేను రెండు కాంక్రీట్ సజెషన్స్ ఇచ్చాను. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఒకటి పెడితే ఎఫ్. సి. ఐ ద్వారా మనకు బస్తాకు వస్తున్న రు. 2రి ల నష్టంలేకుండా పోతుంది. బెటర్ మానేజిమెంటు కూడా ఉంటుందని చెప్పాను. పెన్షనర్లు చాలా బాధపడుతున్నారు. తొందరగా వారికి సహాయం కావాలని అడిగాను. ఈ మూడు విషయాలపై నాకు సమాధానం కావాలి.

6-40 p.m.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు యిన్‌క్లైమెనరీ క్రెండ్స్ విపరీతంగా ఉండడంవలన ఫంక్షోభం వచ్చింది. ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం కాంక్రీడ్ రుపీనోట్సును డిమానిటైజేషన్ చేయడంద్వారా కొంత ఎఫెక్టు ఉంటుంది. రెండవది బ్లాక్‌మనీ హోర్డర్లును అదుపులోకి తీసుకోవడంవలన కొంత కంట్రోలులోకి వస్తుంది, ఇటువంటి అంశాలపైన కేంద్రప్రభుత్వానికి మన ప్రభుత్వం మార్గదర్శకంగా ఉండడానికి కృషి చేస్తుందా ? లేకపోతే కేంద్ర ప్రభుత్వం దగ్గరకు 20 మంది మంత్రులు వేయడానికి 80 మంత్రిణిలను వేయటానికి శాంక్షన్ చేయండి అవి ఆ విధముగా తాత్కాలికమైన ప్రయోజనాలకే పాటు పడతారా ? ఈ విషయం పైన నుస్పష్టంగా చెప్పాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తుంది స్టేట్ ఫుడ్ కార్పొ విషయంలో

సెంటరుతో స్టేటుగవర్న మెంటుకి తగాదాలున్నాయా, మాతో చెప్పండి మేము రాష్ట్రప్రభుత్వానికి మద్దతు యివ్వడానికి సిద్ధముగా ఉన్నాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, 17.2 క్రోర్సు ఎట్లా కలెక్టుచేస్తారో వివరాలు చెప్పలేదు. ఎలక్ట్రిసిటీ, కిరోసీన్ విషయం చెప్పలేదు. సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీములో 8,000 స్కీములు పెట్టడానికి రెండున్నర కోట్లు ఖర్చు పెట్టారు. దీనిలో పెడ్యూల్డ్ కాస్ట్స్‌కి బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి ఎంత యిచ్చారనేది ప్రత్యేకంగా చెప్పలేదు.

శ్రీ బి. బసప్ప :—రాయలసీమలో అనంతపురం జిల్లా చాల వెనుకబడినది. దానిని పారిశ్రామికంగా నిర్బంధంగా తీసుకోవాలని చెప్పినాను. ఉరవకొండ ఏరియాకు హైలెవెలు చానలు క్రింద లిఫ్టు యిరిగేషను అవసరం. అక్కడ కరువు కాటకాలు ఎక్కువగా ఉన్నవి. లిఫ్టు యిరిగేషను విషయం చెప్పలేదు.

శ్రీ ఎ. వెంకటరెడ్డి (నెల్లూరు) :—ముఖ్యమంత్రిగారు అనంతపురం నీటి ఎద్దడి విషయంలో తప్పకుండా కన్సిడరు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ బడ్జెటులో ఏమి లేదు. కనీసం వచ్చే బడ్జెటులోనైనా కేటాయిస్తారా?

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలి :—నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఒరిజినల్ ఎలైనుమెంటులో ఉండినవి మార్చడంవలన ఖమ్మంతాలూకాలో 35 గ్రామాలకు యిరిగేషను ఫెసిలిటీస్ లేకుండా పోతున్నది. ఆ పరిస్థితి తగ్గించడానికి ఆ గ్రామాలను వెంటనే చేర్చడానికి మార్గం లేదా?

కుమారి ఎం. కమలమ్మ (నర్సికల్) :—అధ్యక్షా, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు సెంట్రల్ గవర్న మెంటు 1972లో యిచ్చింది. దానిలో లిఫ్ట్ యిరిగేషన్‌కు 27 లక్షలు యివ్వవలసి వచ్చింది. వాటిని తిరిగి యిప్పించి లిఫ్ట్ యిరిగేషన్ స్కీములు అమలు జరపాలి. శ్రీశైలం ప్రాజెక్టు క్రింద 5 లక్షల ఎకరాలు సాగుకు ఫీలవ్వుతుందేమో ప్రయత్నం చేయాలి. వాటి గురించి మంత్రిగారు చెప్పాలని కోరుచున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—వరంగల్లు తెలంగాణాలో ముఖ్యమైన పట్టణం. దానికి నీటి సరఫరా గురించి ఈ బడ్జెటులో లేదు. ఈ సంవత్సరం చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—వరంగల్లుకు మంచినీటి సరఫరా చేయడానికి 8 కోట్ల రూపాయలు అవుతుంది. 5 ప్లానులో ఉంది. ఈ సంవత్సరం లారీల మీద వరంగల్లుకి నీరు యిస్తాం.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—ధరలు పెరగడానికి ప్రతి దానికి కేంద్ర ప్రభుత్వం మీద బాధ్యత రాష్ట్రప్రభుత్వం పెట్టి మాట్లాడుతున్నారు. ఈ పందర్భంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా సంప్రదించి ధరలను అదుపులో పెట్టించడానికి కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. రామశర్మ :—సబ్ రిజిస్ట్రారు పైన కరప్షన్ కేసు విషయం చెప్పలేదు. మా తాలూకాకు కావలసిన మైనంపల్లి వాగు మీద ప్రాజెక్టు విషయం చెప్పలేదు.

(శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—ధరలు పెరుగుతున్న సమయంలో పేదవారికి మధ్య తరగతి ప్రజలకు చౌక ధరకు బియ్యం యిచ్చేటట్లు చూచే విషయం ఆర్థిక మంత్రిగారు చెప్పలేదు. పశ్చిమ గోదావరి జిల్లా డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీలో ఎరువుల కుంభకోణం విషయం తక్షణమే పరిశీలించి చర్య తీసుకుంటారా?

(శ్రీ కె. చామోదరరావు (బుగ్గాశం) :—వ్యవసాయ దారులకు సరియైన పంటధర రావడం లేదు. ప్రభుత్వం ఒక శాంపిల్ ప్లాటు తీసుకుని సాగుచేసి వ్యవసాయ ఉత్పత్తికయ్యే ఖర్చులు తెలుసుకుని కిట్టుబాటు ధర ఏమవుతుందో నిర్ణయించాలని చెప్పాను.

(శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, సిక్స్ పాయింటు ఫార్ములా ప్రకింద సెంట్రల్ యూనివర్సిటీ వస్తుందన్నారు. ప్రస్తుత విద్యా విధానం గురించి బడ్జెటు సెషనులో సలహాలు యిస్తామని చెప్పడం జరిగింది. సెంట్రల్ యూనివర్సిటీకి ఫీడరు స్కూల్సు ఎలా ఉండాలనేది ప్రభుత్వం ఆలోచించిందా? బెల్ట్ ఏరియాస్‌లో ఫుడ్ సిట్యుయేషన్ గురించి చెప్పాము. దాని గురించి చెప్పలేదు. అసెంబ్లీ స్టాఫ్ సమావేశాలలో ఎక్స్‌టార్ వర్కు చేస్తారు. వారికి రెమ్యూనరేషను యివ్వాలని చెప్పాను. దాని గురించి చెప్పలేదు.

(శ్రీ కె. వెంగళరావు :—దానికి యిమీడియేటు సానుభూతి వచ్చింది.

(శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—కోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ పని పూర్తి చేస్తారా? నర్సనపల్లి ప్రాజెక్టుకు గురించి వెంటనే చర్య తీసుకుంటారా?

(శ్రీ కె. రామచంద్రరావు :—గోధుమ కొనుగోలు గురించి చెప్పాను.

(శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—ఇన్ని ప్రశ్నలు వరసగా అడుగుతూంటే వేగ్‌గానే చెబుతారు.

(శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—వంచదార ఫ్యాక్టరీ నుంచి వసూలు చేసిన పర్చేజ్ టాక్సు ఆ ఏరియాల్‌లో రోడ్ల మరమ్మతు చేయడానికి చిన్న చూపు చూడడం జరిగింది. 50% అలాటు చేయాలని కోరినాము. దానిగురించి చెప్పాలి.

(శ్రీ కె.వి.యస్. వర్మనాభరాజు —విశాఖపట్నానికి సంబంధించినంత వరకు 5 లక్షల ప్రొవిజను యిన్‌క్లూడు చేయలేదు, ఇతర ప్రాంతాలు ఆలోచిస్తారా?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, వంకా సత్యనారాయణగారు నాగార్జునసాగర్ విషయం చెప్పారు. ఇదివరకటి సమావేశంలోనే పేరుబొట్ల పాలెం విషయం పరిశీలనకు వెళిన కమిషను పరిశీలన జరుగుతున్నది. ఇతర రాష్ట్రాల మంచి తేవాలని చెప్పారు. బయటినుంచి అవసరం లేదు, మన మెషినరీ ఉంది, చేస్తూనే ఉన్నారు. గవర్నమెంటువారు పరిశీలన చేస్తారు. ఈ ప్రతిదానికి కమిషను వేయాలంటే.....

(శ్రీ ఎ. శ్రీరాములు :—వేసిన కమిషనుకే అన్ని విషయాలు అప్పచెప్పండి.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సు ప్రకారం చేస్తారు. అన్ని విషయాలు అంటే సాధ్యం కాదు. రంగదాసుగారు శ్రీశైలం సబ్‌మర్షన్ గురించి చెప్పారు. వారు దానిలో సభ్యులుగా ఉన్నారు.

(శ్రీ కె. రంగదాసు :—సంవత్సరం కావచ్చింది. ఇంతవరకు మీటింగు కాలేదు.

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—నాగార్జునసాగర్, పోచంపాడు పరిశీలన చేసిన తరువాత అక్కడ కాంపెన్సేషన్ ఎంత యిచ్చారో తెలుసుకున్న తరువాత మీటింగు పెడదామనుకున్నారు. దానినను సరించి జరగలేదు. మీరు ఆ విషయం చూసిన తరువాత కార్యక్రమం జరుగుతుంది.

6-50 p.m.

(శ్రీ కె. రంగదాస్ :—మీటింగ్ పిలువలేదు.

(శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—రెవెన్యూ బోర్డు ఫస్ట్ మెంబరుగారికి ఈ కార్యక్రమము వారి పంపించి మీటింగు పిలువమని చెబుతాను. బ్లాక్‌మనీని కేంద్ర ప్రభుత్వమువారు అప్పుడప్పుడు పట్టుకొంటున్నారు. యఫ్. సి. ఐ. తీసివేసి రాష్ట్రములో ఇంకొకటి పెట్టాలని అన్నారు. ఏదైనా సంస్థ పెట్టినపుడు దాని అనుభవాలు మనకు వున్నవి. నష్టము వస్తున్నది. అవకతవకలు జరుగుతున్నవి. కొత్త సంస్థను పెట్టి లేనిపోని చిక్కులు తెచ్చుకొనేకంటె వున్నదానిని వుండనివ్వండి. పెన్షన్ విషయములో వచ్చిన అప్లికేషన్సు అన్నింటిని ప్రభుత్వమాలోచన చేస్తున్నది. పే రివిజన్ కమీషన్‌ను వేశారు. ఈ సమస్యలన్నీ వారికి పంపించారు. పరిశీలన జరుగుతున్నది. డి. ఏ మెర్జ్ స్కేల్స్‌గాని, పెన్షన్ విషయముగాని వారు పరిశీలన చేస్తారు.

(శ్రీ ఎ. శ్రీరాములు :—పెన్షనర్స్ చాల బాధపడుతున్నారు. ప్రక్క రాష్ట్రాలవారు అంతో ఇంతో రిలీఫ్‌ని ప్రొవైడ్ చేశారు. మన గవర్నమెంటు కూడ కొంత రిలీఫ్‌ని ప్రొవైడ్ చేయడం మంచిది.

(శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—రీసోర్సెస్ మోబిలైజేషన్‌ని సపోర్ట్ చేయాలి. ఖర్చును సపోర్ట్ చేయవచ్చును.

Sri A. Sreeramulu :—There are concrete suggestions for resources mobilization; one is betterment levy collection and the second is Raj Committee recommendations.

